ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
స్త్రీ వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

ఆదివారం 8 మార్చి 2026 | Sunday 8 march 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 27 సంచిక: 303 | Vol.No 27 Issue No .303 | www.visionandhra.in

## మహిళల రక్షణ సమాజం బాధ్యత

- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సిఎం రేవంత్






హైదరాబాద్,మార్చి7 : మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం

మిగతా2లో..

## గూగుల్ సిఇవో పిచాయ్‌కు భారీ జీతం

- కంపెనీ లాభాల దృష్ట్యా జీతం 692 మిలియన్ డాలర్లకు పెంపు



న్యూయార్క్,మార్చి7 :గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ నాయకత్వంలో అల్ఫాబెట్ మార్కెట్ విలువ పైపైకి దూసుకెళుతోంది. కంపెనీ భారీ మొత్తంలో లాభాలు గడిస్తోంది. గతంలో 535 బిలియన్ డాలర్లు ఉన్న మార్కెట్ విలువ ఇప్పుడు 3.6 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ నేపథ్యంలో కంపెనీ ఉన్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్న సుందర్ పిచాయ్‌కి అల్ఫాబెట్ శుభవార్త చెప్పింది. తాజాగా, భారీ

మిగతా2లో..

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భట్టి భేటీ



మిగతా2లో..

## మమతా బెనర్జీ, బెంగాల్ ప్రభుత్వం తీరుపై ద్రౌపది ముర్ము అసహనం

- బెంగాల్ పర్యటనలో ప్రోటోకాల్ వైఫల్యం
- సీఎం లేదా మంత్రుల నుంచి అధికారిక స్వాగతం అందలేదన్న రాష్ట్రపతి
- మమతా బెనర్జీపై తనకు ఎలాంటి ద్వేషం లేదన్న రాష్ట్రపతి
- మమత తనకు సోదరి లాంటి వారన్న రాష్ట్రపతి



న్యూఢిల్లీ,మార్చి7 : పశ్చిమ బెంగాల్ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ వైఫల్యం కనిపించిందని

మిగతా2లో..

## 99 రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

- హౌసింగ్ బోర్డులోని 5వేల రిజిస్ట్రేషన్ల పక్రియ పూర్తిచేయాలి
- పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,మార్చి7 : ప్రజాపాలన- ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈరాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి శనివారంనాడు సచివాలయంలో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్,

మిగతా2లో..

## శాంతియుత వాతావరణమే శ్రీరామరక్ష

- లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత
- 130 మంది మావోయిస్టులు లొంగుబాటు
- గణపతి కూడా లొంగి పోవాలన్న సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి7 :శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా

మిగతా2లో..



## సైబరాబాద్ మహిళా పోలీసుల ప్రతిభ

- ప్రతిభ, అంకితభావంతో గుర్తింపు
- శాంతిభద్రతల పరిరక్షణలో తమదైన ముద్ర



హైదరాబాద్,మార్చి7 : అక్టోబర్ 21న నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, మహిళా పోలీస్ అధికారులు క్రమశిక్షణతో కూడిన పరేడ్‌లో పాల్గొని అమరవీరులకు ఘన నివాళు లర్పించారు. ఈ కవాతులో వారు ప్రదర్శించిన ఏకాగ్రత, సమన్వయం, వృత్తిపరమైన అంకితభావం పరేడ్‌కు మరింత గౌరవాన్ని చేకూర్చింది. నగరానికి విచ్చేసే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులకు ఇచ్చే 'గార్డ్ ఆఫ్ హానర్', వారి సమయపాలన మరియు బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు అద్దం పడుతోంది. కేవలం పగటి విధులతోనే పరిమితం కాకుండా, మహిళా పోలీసులు రాత్రి సమయాల్లోనూ అత్యంత అప్రమత్తతతో సెంట్రీ విధులను నిర్వర్తిస్తున్నారు. కమిషనరేట్ పరిధిలోని కీలక ప్రాంతాలు, కార్యాలయాల వద్ద నిరంతరం కాపలా కాస్తూ నగర భద్రతా వ్యవస్థలో తమవంతు కీలక పాత్ర పోషిస్తున్నారు. వృత్తిపరమైన బాధ్యతలతో పాటు, హోం గార్డ్స్ వార్షికోత్సవం వంటి అధికారిక కార్యక్రమాల్లో మహిళా పోలీసులు వ్యాఖ్యాతలుగా వ్యవహరిస్తూ తమలోని సృజనాత్మకతను ప్రదర్శిస్తున్నారు. సభలను సమర్థవంతంగా నడిపిస్తూ, తమ వాగ్ధాటితో కార్యక్రమ నిర్వహణను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రతిష్టాత్మక 'మిస్ వరల్డ్' పోటీల బందోబస్తు విధుల్లో మహిళా

మిగతా2లో..

## రైతుబంధు ఇంకా ఎప్పడిస్తారు

- మూడు పంటలకని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వరా
- కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు

కరీంనగర్,మార్చి7 : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం గోపాలరావుపల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు



## విడాకులు వచ్చేవరకు విజయ్ ఇంట్లోనే ఉంటాను

- అలా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వండి
- కోర్టును కోరిన విజయ్ భార్య సంగీత
- తన వ్యక్తిగత జీవిత చికాకులపై స్పందించిన విజయం
- కార్యకర్తలు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాని సూచన

చెన్నై,మార్చి7 : తమిళ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ పిటిషన్ వేసిన ఆయన భార్య సంగీత తాజాగా మరో

మిగతా2లో..



## ప్రపంచ దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర

- ఎక్కడికి వెళ్లినా భారతీయ నిపుణులు కనిపిస్తారు
- గ్రీన్ ఎనర్జీలో స్వయం సమృద్ధితో పాటు, ఎగుమతికి అవకాశం
- త్వరలో రివర్స్ మైగ్రేషన్ కూడా సాధ్యమే
- సంతానోత్పత్తిని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉంది
- ఢిల్లీ సదస్సులో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు

న్యూఢిల్లీ,మార్చి7 :నిపుణులు, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వచ్చే రోజులు వచ్చాయని, త్వరలోనే 'రివర్స్ మైగ్రేషన్' ప్రారంభమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు.గతంలో మన నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు వెళ్లడం 'మేధో వలస'గా భావించేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. ప్రపంచ గమనంలో భారతీయుల పాత్ర, నాలెడ్జ్ ఎకానమీలో దేశం సాధించబోతున్న ప్రగతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారన్నారు. సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారత విదేశీ



వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహించిన 'రైసినా డైలాగ్' సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంతో కలిసి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందే. డిప్లమసీ, ఫ్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోంది. మన దేశం భవిష్యత్‌లో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే

మిగతా2లో..

## నీటిపారుదల లస్కర్లకు శుభవార్త

- రోజువారీ వేతనం 350 నుంచి 550కి పెంపు
- ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం




అమరావతి,మార్చి7 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సాగునీటి వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బందికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం తీపి కబురు అందించింది. జలవనరుల శాఖలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న 'లస్కర్ల' దశాబ్దాల కష్టాన్ని గుర్తించి.. వారి రోజువారీ వేతనాన్ని భారీగా పెంచుతూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో వీరికి అందుతున్న అరకొర వేతనాల స్థానంలో.. గౌరవప్రదమైన

మిగతా2లో..

## గూగుల్ సిఇవో పిచాయ్‌కు భారీ జీతం

మొత్తంలో ప్యాకేజీని ప్రకటించింది. ది ఫైనాన్షియల్ టైమ్స్ శనివారం తెలిపిన వివరాల మేరకు.. పిచాయ్ ప్యాకేజీని రానున్న మూడేళ్లలో 692 మిలియన్ డాలర్లకు పెంచుతూ అల్ఫాబెట్ కీలక నిర్ణయం తీసుకుంది. మన ఇండియన్ కరెన్సీలో దాని విలువ 6,361 కోట్ల రూపాయలు. 692 మిలియన్ డాలర్లలో పిచాయ్ జీతం కేవలం 2 మిలియన్ డాలర్లు మాత్రమే. మిగిలినదంతా పనితీరు ఆధారిత స్టాక్స్ , పరిమిత స్టాక్స్ రూపంలో ఉండనుంది. పిచాయ్‌కి ఇచ్చే పనితీరు ఆధారిత స్టాక్స్ విలువ 126 మిలియన్ డాలర్లుగా ఉంది. పరిమిత స్టాక్స్ ద్వారా పిచాయ్ 84 మిలియన్ డాలర్లు అందుకోనున్నారు. అల్ఫాబెట్ అనుబంధ సంస్థలు వ్యోమోలో 130 మిలియన్ డాలర్ల విలువైన షేర్స్.. వింగ్ ఏవియేషన్‌లో 45 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను యజమాన్యం కేటాయించింది. పిచాయ్ నాయకత్వం మీద ఉన్న నమ్మకంతోటే ప్యాకేజీ భారీగా పెంచినట్లు అల్ఫాబెట్ బోర్డ్ పేర్కొంది. కాగా, 53 ఏళ్ల సుందర్ పిచాయ్ 2004లో అల్ఫాబెట్‌లో ఉద్యోగంలో చేరారు. క్రోమ్‌ను అభివృద్ధి చేయటంలో కీలక పాత్ర పోషించారు. అంచెలంచెలుగా ఎదిగి గూగుల్ సీఈఓ స్థానానికి చేరుకున్నారు.

## గవర్న్ జిష్ణుదేవ్ వర్మతో భట్టి భేటీ

హైదరాబాద్,మార్చి7 : మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీ పై వెళుతున్న జిష్ణు దేవ్ వర్మని లోక్ భవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలను పంచుకున్నారు. అలాగే ఇంతకాలం తెలంగాణ గవర్నర్గా ఇక్కడి అభివృద్ధిలో భాగమైనందుకు అభినందించారు. ఇటీవలి మార్పుల్లో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా వెళుతున్నారు. తెలంగాణకు శుక్లా రానున్నారు.

## మమతా బెనర్జీ, బెంగాల్ ప్రభుత్వం తీరుపై ద్రౌపది ముర్ము అసహనం

ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతివ్వలేదని, అలాగే రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు ముఖ్యమంత్రి లేదా మంత్రుల నుంచి అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. ఆదివాసీ సదస్సుకు తాను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉందని తెలిపారు. దీనికి ప్రభుత్వం అనుమతించకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఇంత చేసినప్పటికీ తనకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఎలాంటి ద్వేషం లేదని, ఆమె తన సోదరితో సమానమని అన్నారు. కానీ ఆమె కోపంగా ఉండవచ్చని వ్యాఖ్యానించారు. బెంగాల్ గవర్నర్ ట్రాన్స్ ఫర్ అయినందున స్వాగతం పలకలేకపోయారని తనకు తెలుసని అన్నారు. తాను కూడా బెంగాల్ బిడ్డనే అని అన్నారు. 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్‌లోని సిలిగురికి వెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతికి ముఖ్యమంత్రి లేదా ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు స్వాగతం పలకాలి. కానీ అధికారికంగా స్వాగతం పలకడానికి ప్రభుత్వం తరఫున ఎవరూ రాలేదు. అంతర్జాతీయ సంతాల్ సదస్సును బిధాన్ నగర్‌లో నిర్వహించాల్సి ఉండగా, అధికారులు సిలిగురిలోని గోసాయిన్‌పూర్‌కు మార్చారని ద్రౌపది ముర్ము తెలిపారు. సంతాల్ సదస్సుకు పెద్ద ఎత్తున సంతాల్ ఆదివాసీలు తరలి వస్తుండటం తాను చూశానని, కానీ వారిని కొంతమంది అడ్డుకున్నారని ఆరోపించారు. సంతాల్ జాతీయులు ఏకంకావడం, చదువుకోవడం, బలోపేతం కావడం వారికి ఇష్టం లేనట్లుగా ఉందని అన్నారు.

## 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

హౌసింగ్ బోర్డ్ నిర్ధేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ప్లాట్లు, స్థలాలను వాయిదాల రూపంలో కొనుగోలు చేశారని ఇందులో కొంతమంది అసలు మరికొంతమంది వడ్డీలు చెల్లించాలని, ఇంకొంతమంది వాయిదాల గడువు ముగిసిపోయిందని ఈ విధంగా దాదాపు ఐదు వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉందని ఈసందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు.దీనిపై మంత్రిగారు స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసలు, వడ్డీ, ప్రస్తుత మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ పోర్టల్ వల్ల ప్రజలు ఎవరూ అధికారుల చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని, పూర్తి సమాచారం పోర్టల్ లోనే ఉంటుందన్నారు. టాయింపుదారులు తమ రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధృవీకరణ మరియు ఇతర లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చు.డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా, పౌరులకు సేవలు మరింత చేరువవుతాయి. ఇది హౌసింగ్ బోర్డు మరియు అలాటీల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. ఊాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు. పూర్తి వివరాలు వీడియోలో చూడండి.

## సైబరాబాద్ మహిళా పోలీసుల ప్రతిభ

పోలీసులు ప్రదర్శించిన అత్యుత్తమ పనితీరును పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా కొనియాడారు. క్లిష్టమైన పరిస్థితుల్లో వారు చూపిన అంకితభావాన్ని గుర్తిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉన్నతాధికారుల నుంచి అందుతున్న ఈ గుర్తింపు, ఇతర మహిళా సిబ్బందికి స్ఫూర్తినిస్తోంది. విధి నిర్వహణలో మహిళా పోలీసులు కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, ప్రాణదాతలుగానూ నిలుస్తున్నారు. పరిగి నుంచి విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న ముగ్గురు ఏఆర్ మహిళా కానిస్టేబుళ్లు దీపశ్రీ, వనజ, పద్మలు ప్రమాద స్థలిలో చూపిన చొరవ అభినందనీయం. ప్రమాదానికి గురైన బస్సు వెనుక ప్రయాణిస్తున్న వీరు, ఘటన జరిగిన ఐదు నిమిషాల్లోనే అక్కడికి చేరుకున్నారు. క్షణమాత్రం ఆలస్యం చేయకుండా, మరో ఏడుగురు కానిస్టేబుళ్లతో కలిసి మొత్తం 11 మంది క్షతగాత్రులకు సీపీఆర్ నిర్వహించి, వారి ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు.

## నీటిపారుదల లస్కర్లకు శుభవార్త

జీతభత్యాలను కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం జారీ చేసిన జీవో ప్రకారం.. ఇప్పటివరకు లస్కర్లకు చెల్లిస్తున్న రోజువారీ వేతనం రూ.350 నుంచి రూ.550కి పెరిగింది. అంటే ప్రతి రోజూ రూ.200 అదనంగా లబ్ది చేకూరనుంది. నెలకు సగటున లెక్కగడితే.. ఒక్కో కార్మికుడికి సుమారు రూ.6,000 వరకు అదనపు వేతనం లభిస్తుంది. పెరిగిన జీవన ప్రమాణాలు, నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ సానుకూల నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ రంగమే వెన్నెముకగా ఉన్న రాష్ట్రంలో.. సాగునీటి పంపిణీ వ్యవస్థను కంటికి రెప్పలా కాపాడేది లస్కర్లే. వీరు సాగునీటి కాలువలు, తూముల ద్వారా పొలాలకు సక్రమంగా నీటిని విడుదల చేయడం.. షట్టర్ల మూసివేత, ఓపెనింగ్ మరియు గేట్ల నిర్వహణను పర్యవేక్షించడం.. కాలువల గట్టుల పటిష్టతను చూడటం, ప్రమాదకరమైన లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టడం.. ఆఖరి ఆయకట్టు రైతు వరకు నీరు అందేలా నిరంతరం పహారా కాయడం వంటి పనులు చేస్తుంటారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ వేతన పెంపు డిమాండ్‌ను పరిష్కరించడం ద్వారా.. క్షేత్రస్థాయిలో పని చేసే కార్మికుల్లో మనోధైర్యం పెరగనుంది. ముఖ్యంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగడమే కాకుండా.. సాగునీటి పంపిణీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# మహిళల రక్షణ సమాజం బాధ్యత

కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర

ఉన్నారు. ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధులు పెరుగుతున్నారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5శాతమే ఉంది. 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలని చెబుతున్నా. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తాం. భవిష్యత్‌లో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉంది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. విభిన్నంగా ఆలోచించే వారికోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నాం. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్ సిటీలు కూడా నిర్మిస్తున్నాం. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో పెను మార్పులు వస్తాయి. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఐటీ రంగం నుండి గ్రీన్ ఎనర్జీ వరకు, జనాభా విధానం నుండి ఏఐ వరకు భవిష్యత్ భారత్ ఎలా ఉండబోతోందో తన విజన్‌ను పంచుకున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ డిప్లొమాట్లు భారతీయులేనని చంద్రబాబు కొనియాడారు. ఎక్కడికి వెళ్లినా స్థానిక సంస్కృతులతో కలిసిపోవడంలో భారతీయులకు మించిన వారు లేరన్నారు. నవ్యాంధ్రను డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. భారత్ ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ సాధిస్తోందని, భవిష్యత్తులో దేశం విద్యుత్తును ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఏఐ , క్వాంటం ఏఐ అల్గారిథమ్స్ రంగాల్లో యువతకు అపారమైన అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి నిదర్శనంగా ఇటీవల శిక్షణ కోసం పిలుపునిస్తే 50 వేల మంది యువత రిజిస్టర్ చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. దేశం ఎదుర్కోబోతున్న 'ఏజింగ్' అంటే వృద్ధాప్య జనాభా సమస్యపై చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. గతంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన తాను, ఇప్పుడు భవిష్యత్ ప్రమాదాన్ని గుర్తించి 'జనాభా నిర్వహణ' గురించి మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఏపీలో ఫెర్టిలిటీ రేటును 1.5 నుండి 2.1కు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించారు. మూడో బిడ్డ పుడితే రూ. 25 వేల ఆర్థిక సాయంతో పాటు, ప్రతి నెలా రూ. 1,000 అందించాలని నిర్ణయించాం అన్నారు. తల్లిదండ్రులకు ప్రోత్సాహకంగా చైల్డ్ కేర్ లీవ్ వంటి సౌకర్యాలపై ఆలోచన చేస్తున్నాం. గతంలో భారతదేశంలో ఉన్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దేశానికి పెద్ద ఆస్తి అని, ప్రస్తుతం మైక్రో ఫ్యామిలీల వల్ల వస్తున్న మార్పులపై ప్రజల దృక్పథం మారాలని ఆయన పిలుపునిచ్చారు.

# విడాకులు వచ్చేవరకు విజయ్ ఇంట్లోనే ఉంటాను

పిటిషన్ వేశారు. నివాస హక్కులు కోరుతూ ఈ పిటిషన్ వేశారు. వివాహం తర్వాత తాము కలిసి నీలాంగరైలో నివసించిన వైవాహిక గృహంలో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ చెంగల్పట్టులోని జిల్లా కోర్టును ఆమె ఆశ్రయించారు. దీనిపై తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. విజయ్ నుంచి విడాకులు కోరడంతో ఇంట్లో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వడంలేదని కోర్టుకు సంగీత తెలిపారు. తాను లండన్‌కు చెందిన వ్యక్తిని కావడంతో మరెక్కడా ఉండేందుకు అనుమతి లేదన్నారు. తనకు విజయ్ ఇంట్లో ఉండే హక్కు ఉందని కోర్టుకు వివరించారు. విడాకుల ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ నీలాంగరై ఇంట్లో ఉండేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. సంగీత ఇటీవల 28 ఏళ్ల తమ వైవాహిక జీవితానికి ఉద్వాసన పలుకుతూ వివిధ కారణాల రీత్యా విడాకులు ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. విజయ్‌కు వివాహేతర సంబంధం ఉందని, అది తనకు తన పిల్లలకు అవమానంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఏప్రిల్ 20న ఈ కేసు విచారణకు రానుంది. యూకేకు చెందిన సంగీత లండన్‌లో చదువుకున్నారు. 1999 ఆగస్టు 25న విజయ్‌ను వివాహమాడారు. వీరికి సంజయ్ అనే కుమారుడు, దివ్య అనే కుమార్తె ఉన్నారు. తనపై ముసురుకున్న వివాదాలపై సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ ఎట్టకేలకు స్పందించారు. ఆ సమస్యల కారణంగా అభిమానులు, ప్రజలు ఇబ్బంది పడుతుంటే బాధగా ఉందని వ్యాఖ్యానించారు. టీవీకే ఆధ్వర్యంలో చెన్నై సమీపంలోని చెంగల్పట్టు వద్ద నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో విజయ్ పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత వివాదాల గురించి తాను చూసుకుంటానని, పార్టీ కార్యకర్తలంతా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. మహిళలకు ప్రత్యేక వరాలు ప్రకటిస్తూ మేనిఫెస్టో విడుదల చేశారు. ఇటీవల నాకు ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందుల గురించి మీరు ఆలోచించాల్సిన పనిలేదు. వాటిపై మీరు పోరాటం చేసి వాళ్లను బాధించాల్సిన అవసరం అంతకన్నా లేదు. అవన్నీ నేను చూసుకుంటాను. మీరు చేయాల్సిందల్లా ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే. నా వ్యక్తిగత విషయాలను ఎలా పరిష్కరించుకోవాలో నాకు బాగా తెలుసు. ఇవన్నీ మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంటే నాకు బాధగా ఉంది. వాటి సంగతి తర్వాత చూస్తా అని మహిళా దినోత్సవ కార్యక్రమంలో విజయ్ అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లన్నీ కాంగ్రెస్ కార్యకర్తలకే

- నిధులు లేకుండా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎలా సాధ్యం
- ప్రజా సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- పాలమూరులో పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ




**మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 7 విజన్ ఆంధ్ర** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తలకే వర్తింప జేస్తుందని ఎంపీ డీకే అరుణ ఆరోపించారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండేళ్ల కాలంలో ఏం సాధించిందని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందని పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అసహనం వ్యక్తం చేశారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా కార్యక్రమాన్ని ఎలా విజయవంతంగా చేస్తారని ప్రశ్నించారు. శనివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీకే అరుణ మాట్లాడారు. రాష్ట్రంలో అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా కోల్పోయిందని ఆరోపించారు. కేంద్రం ఇచ్చే నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. యూజీ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కూడా రాష్ట్రానికి రావడం లేదన్నారు. ముఖ్యమంత్రి రెండు సంవత్సరాలకు అయిపోయిన తర్వాత కూడా ప్రణాళిక అంటూ రావడం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పాత ప్రణాళికలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. కేవలం మీటింగ్లో పేరిట కాలయాపనతో చిత్తశుద్ధి లేకుండా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంతా భోగస్ అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని విమర్శించారు. ఈ పథకానికి అర్హత ఉన్న లబ్ధిదారులు ముందుగా బేస్ మెట్లు చేసుకున్నారని అర్హులు కాదంటూ నిరుపేదలకు ఈ పథకంలో న్యాయం జరగడం లేదన్నారు. ఇందిర మహిళల లబ్ధిదారులకు సక్రమంగా బిల్లులు కూడా రావడంలేదని అన్నారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు రాక అధికారుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎం ఉద్ధరించిందని 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం చేపట్టారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన 2500 హామీ ఏమైందని రైతు భరోసా ఎటు పోయిందని రైతు రుణమాఫీ ఇంకా ఎందుకు పూర్తి కాలేదని నిలదీశారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కొత్త పెన్షన్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్నికల హామీ మేరకు పెన్షన్లు ఎందుకు పెంచలేదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు పెన్షన్ డబ్బులు అన్నింటిని పెన్షన్ దారులకు బకాయిలు పడ్డారని వాటన్నిటిని చెల్లించాలని అన్నారు. 6 గ్యారంటీలు అన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు భృతి చెల్లించాలని ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించే బాలికలకు స్కూటీలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరవుతున్న ఎమ్మెల్యేలను సమస్యల పరిష్కారంపై ప్రశ్నిస్తున్నారని అందుకే ఎమ్మెల్యేలు కూడా గ్రామాలకు రాకుండా బంద్ అయ్యారన్నారు. మహబూబ్నగర్లో 1200 కోట్లు అంటూ ప్రచారం చేసుకున్న వారు రోడ్లు ఎక్కడ వేశారని నిలదీశారు. ప్రజా సంక్షేమంపై ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరిట అభివృద్ధి చేస్తున్నామని ప్రచారం కోసమే ప్రెస్మీట్లు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు పనిచేయడానికి ముందుకు రావడం లేదన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కాంట్రాక్టర్లను పిలిపించి పనులు చేస్తున్నప్పటికీ రాష్ట్ర వాటా 40 శాతం నిధులు రావడంలేదని కాంట్రాక్టర్లు భయపడి పనులు చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. హైదరాబాదు ప్రత్యేకత తోనే పెట్టుబడులు వస్తున్నాయని అంతే తప్ప ప్రభుత్వం చేపట్టే ప్రచారానికి ఆకర్షితులై రావడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ డబ్బులు కూడా ఇవ్వకపోవడం చూస్తే ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో గ్రహించాల్సి వస్తుందన్నారు. ఏమైనా ఎన్నికలు వచ్చే ముందు పదవి విరమణ పొందిన ఉద్యోగుల నిధుల గురించి ప్రకటనలు తప్ప చేసే పరిస్థితి ఏమి కనిపించడం లేదన్నారు. కొత్త కొత్త ప్రాజెక్టుల పేరుతో వందల కోట్ల నిధులు మంజూరు చేస్తామని హామీలు శంకుస్థాపనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికే నియోజకవర్గాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు అభివృద్ధికి నిధులు కేటాయిస్తే టీచర్ల కొరత తీరిస్తే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. విద్య అభివృద్ధిపై కొత్త ప్రకటనలు ఎందుకని నిలదీశారు. ప్రజా సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రజారోగ్యంపై ఆలోచన లేదు కానీ యాక్షన్ ప్లాన్ కాదు యాక్టింగ్ ప్లాన్ నడుస్తుందని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్య పెట్టకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన క్రీడ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, కార్పొరేటర్లు పాండురంగారెడ్డి ,భరత్ కుమార్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్‌రెడ్డికి చుక్కెదురు

- ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు

అమరావతి,మార్చి7 : కల్తీ నెయ్యి కేసులో నిందితుడిగా ఉన్న టీటీడీలో డెయిరీ నిపుణుడు విజయభాస్కర్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట దక్కలేదు. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు పూర్తయి ప్రాథమిక చార్జ్ షీట్ దాఖలు చేయడంతో బెయిల్ ఇవ్వాలని మోహన్ రెడ్డి వాదించారు. హవాలా మార్గంలో పిటిషనర్‌కు 75 లక్షల రూపాయలు అందాయని సీబీఐ తరఫు న్యాయవాది సురేష్ కుమార్ కోర్టుకు వివరించారు. కాగా, సికింద్రాబాద్‌కు చెందిన విజయభాస్కర్‌రెడ్డిని టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితుడిగా(ఏ34) చేరుస్తూ గత నవంబరు 23న నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ మెమో దాఖలు చేసింది. అర్హత లేని డెయిరీలకు



సహకరించడం ద్వారా ఆయా సంస్థల నుంచి ఆయన భారీగా లబ్ది పొందారని సిట్ తెలిపింది. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డెయిరీ ఎండీ జగ్‌మోహన్ గుప్తా నుంచి రూ.2.50లక్షలు లంచంగా తీసుకున్నారని వెల్లడించింది. ఆల్ఫా డెయిరీ ప్రతినిధుల నుంచి 8 గ్రాముల గోల్డ్ కాయిన్.. వైష్ణవి, భోలేబాబా, మాల్‌గంగా, ప్రీమియర్ ఫుడ్స్ తదితర డెయిరీల నుంచి హైదరాబాద్‌లోని హవాలా ఏజంట్ ద్వారా మొత్తం రూ.83 లక్షలు లంచంగా తీసుకున్నారని ఆరోపించింది.

# కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో జాతీయ స్థాయి స్టూడెంట్ కల్చరల్ కార్నివాల్ "సంస్కృతి'26" వైభవోత్సవ వేడుక ఉత్సాహంగా విజయవంతం

**సాంప్రదాయ బీట్స్ మరియు చలనచిత్ర పరిశ్రమ ప్రముఖ గాయని శ్రీమతి ఇ. మనీషాచే ప్రోషో విద్యార్థిని విద్యార్థుల వినోదం, ఉత్సాహంగా విజయవంతం**

**సాంస్కృతిక మరియు సాంప్రదాయ బీట్‌లు మీ జీవితంలో క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తాయని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి వెల్లడి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 7 ( విజన్ ఆంధ్ర ): ప్లేఫీల్డ్స్ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో సాంస్కృతిక కార్నివాల్ "సంస్కృతి'26" వైభవోత్సవ వేడుక జరిగింది. మ్యూజిక్ డ్యాన్స్ & ఫైన్ ఆర్ట్స్ (యం డి యఫ్) క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు)వారి ఆధ్వర్యంలో నిర్వహించినరు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఇది 2026 మార్చి 6–7 తేదీలలో రెండు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్య ముఖ్య పోషకులు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్. కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, గత రెండు రోజులుగా మా సంస్థలో విభిన్న సాంస్కృతిక మరియు వినూత్న కార్యక్రమాలు జరిగాయి. సంపూర్ణ విధానం విద్యార్థుల మధ్య నైతికతను పెంపొందించడంలో విద్యార్థులను నిమగ్నం చేయడం ద్వారా వ్యక్తిగత మరియు సమిష్టి బాధ్యతను ప్రోత్సహిస్తుంది. రెండు రోజుల పాటు ట్రెడిషనల్ బీట్స్, స్ట్రీట్ ఆర్ట్ ఫెయిర్, ఎలిగంటికా (ఫ్యాషన్ షో), లైవ్ ఫోటోగ్రఫీ కాంటెస్ట్, గెస్సింగ్ గేమ్, సెల్ఫీ కాంటెస్ట్, హుక్ స్టెప్ ఛాలెంజ్, ఫోటో బూత్ డోమ్, డంబ్ చరేడ్స్ మరియు అంతాక్షరి, ఫేస్ పెయింటింగ్ డబ్‌స్మాష్, విద్యార్థుల ప్రదర్శనలు మరియు ఇజీ షో యువకులను ఉర్రూతలూగించాయి. చివరికి అది నైపుణ్యానికి దారి తీస్తుంది అని తెలిపారు. సాంస్కృతిక ,సాంప్రదాయ బీట్‌లు మీ జీవితంలో క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తాయని మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆయన పేర్కొని ముగించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సంస్కృతి'26 & డీన్ విద్యార్థి వ్యవహారాలు, ప్రొఫెసర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు నృత్యం, నాటకం, సంగీతం మరియు గానం రూపంలో తమ ప్రతిభను ప్రదర్శించడం ద్వారా యువ మనస్సుల సృజనాత్మకతకు సాక్షులుగా ఉంటారు. కన్ఫెషన్స్ వంటి 20కి పైగా స్పాట్ ఈవెంట్‌లు వివిధ వేదికలయిన ప్లేఫీల్డ్స్ కిట్స్ వరంగల్, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్ మరియు ఆడిటోరియంలో జరిగాయి. యువ మనస్సులను తేలికపరచడానికి వినోదం, ఉత్సాహం మరియు అభిరుచితో అనుసంధానం చేయడానికి ఇది ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. అన్ని కార్యకలాపాలు విద్యార్థి సంఘం యొక్క సమగ్ర అభివృద్ధికి దారితీస్తాయిఅని ముగించారు. ఈ సందర్భంగా రాజ్యసభ ఫార్మర్ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కిట్స్ వరంగల్ కోశాధికారి. పి.నారాయణరెడ్డి మరియు హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే & కిట్స్‌డబ్ల్యు అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని రెండు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించినందుకు వివిధ విభాగాల డీన్‌లు, వివిధ విభాగాల విభాగాధిపతులను, విద్యార్థిని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సంస్కృతి'26 & డీన్ విద్యార్థి వ్యవహారాలు, ప్రొఫెసర్ కె. శ్రీధర్, కన్వీనర్ సంస్కృతి'26, డాక్టర్ పి.ఎస్.ఎస్. మూర్తి మరియు ఫ్యాకల్టీ ఇన్-ఛార్జ్ యమ్ డి యఫ్ క్లబ్, డాక్టర్ టి. శిరీష, వివిధ విభాగాల డీన్‌లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ & ఫి అర్ ఓ,డాక్టర్ డి. ప్రభాకరా చారి, యమ్ డి యఫ్ క్లబ్ బి. టెక్ చివరి సంవత్సరం విద్యార్థి, ఐటి విభాగం, అధ్యక్షురాలు ఎన్. సంహిత, ఉపాధ్యక్షురాలు పి. శ్రీలాస్య, సంస్కృతి'26 కార్యక్రమం విద్యార్థి ప్రతినిధులు, పి ఎంసి క్లబ్ అధ్యక్షుడు జి. సాయి సుమంత్, కె. సాయి ధనుష్ రెడ్డి, సాయిసాత్విక్ (పోస్టర్ డిజైనర్), వైష్ణవి డిస్కో క్లబ్ పాటు డిస్కో క్లబ్, అధ్యాపక సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు, సాక్ సభ్యులు, విద్యార్ది ప్రతినిధులు, అధ్యాపక సభ్యులు, సిబ్బంది మరియు 4000 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు పత్రం అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



కారేపల్లి , మార్చ్ 7 (విజన్ ఆంధ్ర)ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన గుంపెనపల్లి విజయలక్ష్మి కి రూ. 2, 50,000విలువ చేసే ఎల్ వోసీ ( లెటర్ ఆఫ్ క్రెడిట్ ) మంజూరైంది. తీవ్రమైన కీళ్ల నొప్పులతో బాధపడుతున్న బాధితురాలు ఇటీవల ఎంపీ రఘురాం రెడ్డి ని కలిసి.. తన గోడును వెళ్ళబోసుకోగా.. మానవతా దృక్పథంతో స్పందించిన ఎంపీ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు. దీంతో.. నిజామ్స్ మెడికల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు.. రూ. 2.50లక్షలను కేటాయించగా.. ఆ మంజూరు పత్రాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి శనివారం హైదరాబాద్ లోని తన నివాసంలో అందజేసి, విజయలక్ష్మి త్వరగా కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా.. తమ బాధ తెలుసుకొని వైద్య చికిత్స కు అండగా నిలిచిన పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 7(విజన్ ఆంధ్ర): నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భిక్కనూర్ లక్ష్మీ, చిట్యాల రాజమణిలకు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు , వస్త్రాలు అందజేశారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కతో ఫోన్ ద్వారా మాట్లాడించి, లబ్ధిదారులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర సమయంలో కూలిపోయిన ఇళ్లను చూసి చలించిపోయి అధికారంలోకి రాగానే ఇళ్లను నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని,నిలబెట్టుకున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేయించడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లను కూడా త్వరలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, గ్రామ సర్పంచ్ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్, మున్సిపల్ ఛైర్మన్ ఇప్ప ఉమారాణి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 32వ వార్డ్ కాలువ సమస్యపై వెంటనే స్పందించిన కలెక్టర్

బెల్లంపల్లి మార్చి 7 నేటివార్త బెల్లంపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా రెండవ రోజు 17, 32, 19 వార్డుల్లో కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ, కౌన్సిలర్ నీలి హారిక, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా 32వ వార్డ్‌లో గల పెద్ద కాలువ చెత్తతో నిండి మురుగుకంపు వస్తోందని కౌన్సిలర్ కలెక్టర్‌కు వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ జెసిబి సహాయంతో కాలువలోని పూడిక, చెత్తను తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి శ్రవణ్ , మాజీ కౌన్సిలర్ నిలికృష్ణ, నాయకులు దావ రమేష్, పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# రవన్న పదో వర్ధంతి సభను జయప్రదం చేయండి

## రవన్న వర్ధతి సభ పోస్టర్ ఆవిష్కరణ



ఖమ్మం మార్చ్ 7 (విజన్ ఆంధ్ర)సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాజీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)10వ, వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ శనివారం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిజి రామయ్య సివై పుల్లయ్య ులి మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న ప్రజా పందా బాటను నమ్మి ఆచరించాడు అతివాదా మితవాద పెడదోరనులను వ్యతిరేకించాడు ప్రతి కమ్యూనిస్టు ప్రజలతో మరింత సన్నిహితంగా అభిమాన నాయకులుగా ఎదగాలని కోరుకున్నాడు తన ప్రత్యేక కృషి ద్వారా ఎందరినో కార్యకర్తలను నాయకులను సానుభూతిపరులను తయారు చేశాడు నిత్య కృషివలుడు జీవితాన్ని విప్లవానికి సార్థకంగా మల్చుకున్నాడు. కమ్యూనిస్టులు మారుతున్న సమాజానికి అనుగుణంగా సిద్ధాంతాన్ని మార్చుకోవాల్సిన కర్తవ్యాన్ని బోధించాడు పార్టీకి దాదాపు 20 ఏళ్లకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతూ ఏజెన్సీ మైదానా ఉద్యమాన్ని సమన్వయం చేస్తూనే, నిజామాబాద్ వరంగల్ ఖమ్మం ఉభయగోదావరి జిల్లాలో భూమిలేని పేదలను కూడగట్టి పోడు భూముల పోరాటాన్ని నడిపిన మహనీయుడనీ వారు అన్నారు. కార్యకర్తలను ఉద్యమాన్ని రక్షించే కృషిలో అలుపు లేకుండా వెనక ముందు చూడకుండా నిలిచాడనీ కొనియాడారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా రెండు దశాబ్దలకు పైగా పనిచేశాడు. 2016 మార్చి 9వ తేదీన బ్రెయిన్ స్ట్రోక్ కు గురై చనిపోయారు చనిపోయేనాటికి రవన్న వయసు సరిగ్గా 68 సంవత్సరాలు కామ్రేడ్ రవన్న ఏ ఆశయ సాధన కోసం తన జీవితాన్ని విప్లవానికి అర్పించాడు తాను ఆశించిన సోషలిస్టు సమాజ స్వప్నం నూతన ప్రజాస్వామిక ఆశయం ఉన్నతమైనది, తన ఆశయ సాధన కోసం సాధించాల్సిన కర్తవ్యం మిగిలే ఉంది. దానిని పరిపుష్టి చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వారుఈసందర్భంగా గుర్తు చేశారు. కామ్రేడ్ రవన్న పదవ వర్ధంతి సభను లిఈ నెల 10న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారులిఈ కార్యక్రమంలో, పార్టీ జిల్లా నాయకులు. ఆవుల అశోక్ సిహెచ్ శిరోమణి ఝాన్సీ కే శ్రీను శోభ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే అంకితమైన కాకర్ల కు ఉత్తమ అవార్డు అందజేసిన కేటీఆర్

**నిరుపేదల పెన్నిధిగా పేరు తెచ్చుకున్న నారాయణమ్మ. కాకర్ల నారాయణమ్మ సేవలు వెలకట్టలేనివి**

**మాజీ మంత్రి కే.తారక రామారావు**



నారాయణపేట,( ప్రతినిధి) మార్చ్ 7 (విజన్ ఆంధ్ర) ప్రజాసేవకే అంకితమైన నారాయణమ్మకు ఉత్తమ మహిళా అవార్డు పొందారుపాడి పరిశ్రమతో స్వయం ఉపాధి పొందుతూ ప్రజాప్రతినిధిగా ప్రజలకు ఎన్నో సేవలు చేస్తూ ముందుకు సాగుతున్న నారాయణపేట సింగర్ బేస్ కు చెందిన కౌన్సిలర్ నారాయణమ్మకు హైదరాబాదులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో కాకర్ల నారాయణమ్మకు ఉత్తమ రైతు అవార్డును కేటీఆర్ చేతులమీదుగా అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఆమెకు తమ రైతు అవార్డు కూడా పొందడం జరిగిందని గుర్తుచేశారు. ఉత్తమ రైతుగా ఉంటూ తన వార్డులోని పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి ఆధార అభిమానాలను పొందుతూ మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మూడో వార్డు నుండి టిఆర్ఎస్ పార్టీ నుండి నామినేషన్ వేసి ఘనవిజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శభాష్ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ అంటూ కితాబ్ ఇచ్చారు. 2016 జూన్ నెలలో తమ పురస్కార అవార్డును కాకర్ల నారాయణమ్మ అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారని ఆయన గుర్తు చేశారు. 2008 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా అవార్డు డాక్టర్ చిన్నారెడ్డి చేతుల మీదుగా కాకర్ల నారాయణమ్మ అవార్డు అందుకున్నారు పేదలకు ఆసరాగా కొడుకు పేరు పైన ఒక ట్రస్టు పెట్టి ఆ ట్రస్టు నుండి నిరుపేద మహిళలకు తాళిబొట్లను మెట్టలను అందించి ఆమె ఔన్నత్యాన్ని గుర్తుచేశారు. ఈ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు కూడా బాటలు బాటలు వేస్తూ క్రీడాకారులకు క్రీడా పోటీలు నిర్వహించి తన కొడుకు నాతోనే ఉన్నాడంటూ గెలుపొందిన వారికి బహుమతులను అందించి ఆమె తృప్తి పొందిందని ఆయన గుర్తు చేశారు. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా కాకర్ల నారాయణమ్మకు ఉత్తమ మహిళగా అవార్డు ఇవ్వడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ నారాయణమ్మ సేవలను గుర్తిస్తూ రానున్న కాలంలో ఇలాంటి సేవలు మరిన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సవిత ఇంద్రారెడ్డి సత్యవతి రాథోడ్ సునీత లక్ష్మారెడ్డి లతోపాటు మహిళలు పాల్గొన్నారు

# 15న మాలల ఆత్మీయ సమ్మేళనం



మహబూబ్ నగర్ రూరల్ మార్చి 7 విజన్ ఆంధ్ర ఈనెల 15న మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలె కేశవులు తెలిపారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ పార్టీల నుంచి గెలుపొందిన మాల సర్పంచులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబర్లకు మాలల చైతన్య సమితి , మాల ఉద్యోగుల చైతన్య సమితి ఆధ్వర్యంలో మాల ప్రజాప్రతినిధులకు ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు . శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవనం ఆవరణలో ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అంబేద్కర్ ఇచ్చినటువంటి రిజర్వేషన్లతో నేడు ప్రజాప్రతినిధులుగా గెలిచినటువంటి వ్యక్తులను సన్మానించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మాత్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డితో పాటు ఇతర మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా అంతటి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట మార్చి 07:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త అంతటి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను సూర్యాపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం వాణిజ్య భవన్ సెంటర్ వద్ద కూలి పనులకు వెళ్లే వారికి అల్పాహారం పంపిణీ చేశారు.అంతటి విజయకుమార్ జ్యూయలరీ షాపులో జన్మదినం సందర్భంగా పలువురు పట్టణ జ్యువెలరీ మర్చంట్స్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అంతటి విజయకుమార్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వ్యాపారులు కేక్ కటింగ్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు పంపిణీ చేశారు.తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన జ్యూయలరీ మర్చంట్ అసోసియేషన్ వ్యాపారులకు, ప్రముఖులకు అందరికి అంతటి విజయకుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆరోగ్య లక్ష్మి పథకం పై అవగాహన కార్యక్రమం



చింతకాని, మార్చి 7( విజన్ ఆంధ్ర ఆరోగ్య లక్ష్మి పథకం పై అవగాహన కార్యక్రమాన్ని చింతకాని మండల కేంద్రంలోని లచ్చగూడెం గ్రామంలో అంగన్వాడి 2లో ఐసిడిసి సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కొప్పుల రజిని హాజరై గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణి బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు తల్లులకు ఐసిడిఎస్ సేవలు గురించి వివరంగా అవగాహనను కల్పిస్తూ గర్భిణీ బాలింతలు తప్పకుండా అంగన్వాడి కేంద్రంలో కి వచ్చి మధ్యాహ్నం సంపూర్ణ భోజనం చేయాలని తెలిపారు.అదేవిధంగా 3-6సంవత్సరాల పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో... అంగన్వాడి చింతల రమాదేవి, గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పల్లేటి లక్ష్మణ్ మాదిగ



సూర్యాపేట మార్చి 07:(విజన్ ఆంధ్ర)ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పల్లేటి లక్ష్మణ్ మాదిగ నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ తెలంగాణ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింత బాబు మాదిగ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పల్లేటి లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, మాదిగ హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సూర్యాపేట, కోదాడ, తుంగతుర్తి, హుజూర్నగర్, నియోజకవర్గాల్లో ఎమ్మార్పీఎస్ బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర నాయకులు దుబ్బ రమేష్ మాదిగ, పిడమర్తి వెంకటనారాయణ మాదిగ, ఈర్మయ్య మాదిగ,జలగం స్టాలిన్ మాదిగ, క్రాంతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ శంకర్ లింగేశ్వర స్వామి జాతర

### భక్తిశ్రద్ధలతో కొనసాగినఅగ్నిగుండ ప్రవేశం

ఊట్కూర్, మార్చి 7 ( విజన్ ఆంధ్ర) తెలంగాణ కర్ణాటక సరిహద్దుల్లో కుర్మా నది తీరాన వెలసిన శ్రీ ఇద్లురు శంకర్ లింగేశ్వర స్వామి జాతరవేడుకలునారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని సమస్తాపూర్ శివారులో శనివారం తెల్లవారుజామున ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర వేడుకలు ఉగాది అమావాస్య వరకు పక్షం రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగగా కొనసాగుతాయి. జాతరవేడుకల్లో భాగంగాతొలి ఘట్టం శనివారం తెల్లవారుజామున ఆలయం ముందు ఏర్పాటుచేసిన గుండములో భక్తులు శివనామ స్మరణం జపిస్తూ అగ్నిగుండప్రవేశం చేస్తూ తమభక్తినిచాటారు. తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులుఅగ్నిగుండప్రవేశం చేసేందుకు భారీ ఎత్తున తరలివచ్చారు. దీంతో సమస్తాపూర్ గ్రామ శివారు శివనామస్మరణతో పులకించింది. జాతర వేడుకలకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ కార్యదర్శి భీమప్ప, పూజారి శంకరయ్య తెలిపారు.

## ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 07,(విజన్ ఆంధ్ర)జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం సాయికుంట ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే వీరభద్రుని భద్రకాళి ప్రతిష్ఠ కార్యక్రమం అందరూ ఆహ్వానితులే

### స్థానిక వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రామదాసు నాయక్ రాక తో హర్షం వ్యక్తం చేస్తున్న యాదవ నగర్ ప్రజలు.

### ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తరలి రాబోతున్న భక్తజనం




జూలూరుపాడు మార్చి 8 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం బేతాళ పాడు పంచాయతీ యాదవ నగర్ లో నాలుగు రోజులుగా భద్రకాళి సమేత వీరభద్రుని ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. పలు పూజా కార్యక్రమాలు పూర్తిచేసుకుని నేడు విగ్రహ ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాలు ఈ రోజు మార్చి 8 ఆదివారం ఉదయం 7 గంటలకు మంగళ వాయిద్యములు, అనుస్తానము,పూజలు ,రుద్రాభిషేకం, చేసి ఉదయం 10 56 విగ్రహ ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాలు గ్రామ పురోహితులు చొప్పకట్ల జనార్ధన శర్మ వారి చేతుల మీదుగా కార్యక్రమం జరుగుతుంది . అంతరం అన్న ప్రసాదం వియోగము జరుగును ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే సమయ పాలన పాటిస్తూ సకాలంలో చేరుకొని ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించి భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆశీస్సులు పొందగలరు. ముఖ్య అతిథిగా కార్యక్రమానికి మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఎంపీ రాజ్యసభ సభ్యులు ముదిరాజ్ రవిచంద్ర వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ రానున్నారు. ప్రతిష్ట కార్యక్రమం అనంతరం స్వామి వారి అమ్మవారి దర్శన కార్యక్రమంలో అన్న ప్రసాదం కార్యక్రమాలు జరుగును అందరూ ఆహ్వానితులే వచ్చిన ప్రతి భక్తునికి సకల సౌకర్యాలు కల్పించాము అని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ కమిటీ పేర్కొన్నారు.

# మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- ఎం.పి.డి. కె.అరుణ
- జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,మేయర్ జి.మమత,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి,మహిళా అధికారులు
- హెచ్.పి.వి టీకా పోస్టర్ ఆవిష్కరించిన ఎం.పి.,కలెక్టర్





మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 7 (విజన్ ఆంధ్ర): మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మహబూబ్ నగర్ ఎం.పి. డి. కె .అరుణ. అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎం.పి డి.కె.అరుణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.పి డి. కె.అరుణ మాట్లాడుతూ మహిళలు చాలా సందర్భాల్లో కుటుంబం , ఉద్యోగ బాధ్యతల కారణంగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, వృత్తి జీవితాన్ని సమతుల్యంగా నిర్వహించగలరని తెలిపారు. అందువల్ల మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మహిళలను ప్రమాదకరమైన గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షించేందుకు 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గలతీ బాలికలకు ఉచిత హెచ్‌పీవి టీకాను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. ఈ టీకా తీసుకునేలా మహిళలు , మీడియా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎం.పి కోరారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్థానికంగా చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వారా రుణాలు అందిస్తున్నదని తెలిపారు. దేశంలో మూడు కోట్ల మహిళ సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని లక్ష్యం తో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు

మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ వికసిత భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్య పదవులు చాలా వరకు మహిళల చేతుల్లోనే ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా న్యాయమూర్తి, జిల్లా సంక్షేమాధికారి వంటి కీలక పదవుల్లో మహిళలు ఉన్నారని, తాను కూడా మహబూబ్‌నగర్ ఎంపీగా మహిళేనని పేర్కొన్నారు. అందువల్ల మహిళలు ధైర్యం , ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా : మాట్లాడుతూ మహిళలు తమ శక్తి సామర్థ్యాలు గుర్తించి తమ తమ రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలందరికీ కలెక్టర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.మహిళల్లో హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్నాయని,మంచి పోషకాహారం తీసుకోవాలని,మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. కుటుంబం ఉద్యోగ జీవితంలో ఒకరికి ఒకరు సహకరించుకుంటేనే మహిళలు విజయాన్ని సాధించగలరని అన్నారు.ప్రతి మహిళ తోటి మహిళకు సహకారం అందించాలని అన్నారు

తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలందరికీ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా డి.ఎం.హెచ్.ఓ డి.ఆర్.డి.ఏ, మహిళా , శిశు సంక్షేమ శాఖ అధికారులకు ఆమె సూచించారు.మహబూబ్‌నగర్ మేయర్ జి మమతలి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత హెచ్.పి.వి టీకాను తీసుకొని గర్భాశయ క్యాన్సర్‌ను నివారించుకోవాలని సూచించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి : మాట్లాడుతూ మహిళలు సృష్టికి మూలమని,మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు.

ఈ సందర్భంగా కళాజాత బృందం పాటలు పాడారు, చిన్నారులు సాంస్కృతిక నృత్యాలు చేశారు, మహిళలు క్యాట్‌వాక్, క్విజ్ పోటీలు, బెలూన్ గేమ్స్ వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి డి.కె అరుణ జిల్లా కలెక్టర్‌తో కలిసి హెచ్.పి. వి టీకా కార్యక్రమానికి సంబంధించిన ఇంజెక్షన్‌ను ఆవిష్కరించడంతో పాటు అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా,శిశు,వయో వృద్ధులు,దివ్యాంగుల సంక్షేమ అధికారిణి జరీనా,డి. ఆర్ డి.ఓ నర్సింహులు,డి.ఎం. హెచ్.ఓ డా.కె.కృష్ణడి.ఎస్.ఓ.గంప శ్రీనివాస్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని డి.సునీత, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిని మంజుల,, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, సీనియర్ సిటిజన్ సంఘం సభ్యులు,మహిళా శిశు సంక్షేమ శాఖ సి.డి.పి.ఓ లు,సూపర్వైజర్ లు, తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది రేవంత్ రెడ్డి జేజెమ్మ దిగి వచ్చినా మళ్లీ గెలవదు

### ఇందూరు సభలో ఈటల రాజేందర్



నిజామాబాద్ మార్చ్07:(విజన్ ఆంధ్ర)నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో గెలిచిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానసభకు ముఖ్య అతిథిగా హాజరై గెలిచినవారిని ఎంపీ అరవింద్ తో కలిసి సన్మానించిన మల్కాజ్గిరి ఎంపీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్. ఈటల రాజేందర్ మాట్లాడుతూ ,అరవింద్ తండ్రి డి. శ్రీనివాస్ ని మేము శీనన్న అనిపించుకునేవాళ్ళం. శీనన్న మంచి మానవతా వాది.నేను కొత్తగా ఎమ్మెల్యే అయినప్పుడు ఆయన మంత్రిగా ఉన్నారు. నన్ను ఎంతో ప్రోత్సహించారు. నా ఎదుగుదలలో ఆయన పాత్ర కూడా ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో మహాభారతంలో ధర్మరాజు లాంటి పాత్రను పోషించి అందరిని మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావడానికి కీలక పాత్ర పోషించిన వారు శీనన్న. నేను ఆర్థిక మంత్రిగా మొదటి బడ్జెట్ ప్రవేశపెట్టిన నాడు ప్రతిపక్షంలో ఉండి విమర్శించాల్సిన నాయకుడు కూడా హుందాగా నన్ను అభినందించారు.రాజకీయాల్లో సీనియర్లు జూనియర్లు అని చర్చ జరుగుతుంది ఒక పార్టీలో ఎన్ని సంవత్సరాలు ఉన్నారు. అని కాదు రాజకీయాల్లో ఎన్ని సంవత్సరాలు ఉన్నారని దాన్ని బట్టి సీనియారిటీ ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ బాసులు. తొలికోడి కూసినట్టు తెలంగాణ రాజకీయాల్లో ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు తొలి నిర్ణయం తీసుకుంటారు. తెలంగాణ ఉద్యమంలో సైతం తొలి జెడ్పీ చైర్మన్ గెలిచింది ఇక్కడే. ఈ జిల్లాల ప్రజలు డబ్బులకు లొంగే వారు కాదు. వీరిని మాయచేసుడు కష్టం. మొత్తం తెలంగాణలో మొదట ఇరిగేషన్ ప్రాజెక్టు వచ్చి వ్యవసాయం ఈ జిల్లా వారేచేశారు. రైతు జిల్లా ఇందూరు జిల్లా.ఇందూరులో ఈ దఫా సీట్లు ఎక్కువ గెలిచింది బీజేపీనే. రేపు ఎంపీటీసీ జడ్పీటీసీ కూడా గెలవబోతున్నారు.ఒక్కటే బాధ.. ఎన్నికల్లో డబ్బుల ప్రభావం పెరిగింది.ఇది పోవాలంటే బీజేపీని మరింత బలంగా చెయ్యాలి. నాయకులు, కార్యకర్తలను బలంగా చెయ్యాలి. అలా చేస్తే డబ్బులు అవసరం ఉండదు. కమిట్మెంట్ తో కార్యకర్తలు పనిచేస్తేనే గెలుపు సాధ్యం అవుతుంది. గెలుపే గీటురాయి అని మర్చిపోవద్దు. బీజేపీ కి సిద్ధాంతం ఉంది, కార్యకర్తలు ఉన్నారు మనదేమీ జంగమయ్యల పార్టీ కాదు అని మర్చిపోవద్దు. యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధారణంగా అధికార పార్టీ గెలుస్తుంది.కానీ ఈనాడు కాంగ్రెస్ కి ఆ స్థాయిలో విజయం రాలేదు. సందర్భం వచ్చినప్పుడు కర్రుగాల్సి వాత పెట్టాలి.. కేసీఆర్ కంటే ఎక్కువ లోతులో బొంద పెట్టాలని ప్రజలు భావిస్తున్నారు. రాబోయే కాలం భారతీయ జనతా పార్టీది. నరేంద్ర మోడీ ని పార్టీలకు అతీతంగా దేశ ప్రజలంతా అభిమానిస్తున్నారు. దేశ ప్రజలు కులాలు మతాలు ప్రాంతాలకు అతీతంగా 'మా ప్రధాని' అనుకునే అరుదైన గౌరవం ఒక్క నరేంద్ర మోడీ గారికి మాత్రమే దక్కింది. సుపరిపాలన అందిస్తున్నారు.గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు.మా వెలుగులో మీరు మీ వెలుగులో మేము గెలిస్తేనే పార్టీకి భవిష్యత్తు ఉంటుంది. ఏ విశ్వాసంతో ప్రజలు మనల్ని గెలిపించారో ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి. ఒకసారి నచ్చితే ప్రజలు మనలను వదులుకోరు.రేవంత్ రెడ్డి సర్కారు పెనంపై నుంచి పొయ్యిలో పడ్డట్టు ఉంది. ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి.ఒడ్డు ఎక్కేదాక ఓడ మల్లన్న ఎక్కాక బోడ మల్లన్న అన్నట్లు వ్యవహరిస్తున్నారు. నిరుద్యోగ భృతి లేదు కొత్త పెన్షన్ ఇవ్వలేదు.. ఇచ్చిన హామీల అమలు లేదు.కాంట్రాక్టు పనులు చేసిన వారు బిల్లులు రావాలంటే 12% లంచాలు ఇవ్వనిది రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది. రేవంత్ రెడ్డి జేజెమ్మ దిగి వచ్చినా మళ్లీ గెలవరు. ఈటల రాజేందర్ తెలంగాణలో నెంబర్ వన్ హుందాగా ఉండే నాయకుడు. ఈటల పార్టీలకు అతీతమైన నాయకుడు. అందరికీ సహాయం చేసేవారు. ఎన్నికలు అయ్యాక రాజకీయాలు మాట్లాడరు. 7 సార్లు ఎమ్మెల్యే ఒక సారి ఎంపీ, పదేళ్లు మంత్రి. న్నింటికంటే ముఖ్యం ఆయన తెలంగాణ ఉద్యమకారుడు. మనిద్దరం కలిసి తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొని వద్దాం అని, ఈటల నేను మాట్లాడుకుంటున్నాం. ఆయన సౌమ్యం, నేను స్పీడ్ ఏం జరుగుతుంది చూద్దాం.ఎంపీ అరవింద్, నిజామాబాద్‌ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ గారు, జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులాచారి గారు, పసుపు బోర్డు జాతీయ చైర్మన్ శ్రీ పల్లె గంగారెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇందూర్ ఆత్మగౌరవం గెలిచింది. కానీ మేయర్ పీఠం కోసం కాంగ్రెస్ పార్టీ ఇందూర్ ఆత్మగౌరవాన్ని ఎంఐఎంకు తాకట్టు పెట్టింది.రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి గల్లీ గల్లీ తిరిగి ఇందూర్ గడ్డ మీద మన బీజేపీ ఒంటరిగా సాధించిన 28 స్థానాల్లో "సగం సీట్లు" కూడా వాళ్ళు గెలుచుకోలేకపోయారు.మున్సిపల్ ఎన్నికల్లో మీరు భారతీయ జనతా పార్టీపై నమ్మకంతో గొప్ప ఆశీర్వాదాన్ని అందించారు. అదే స్ఫూర్తితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీని ఆశీర్వదించండి! మన గ్రామాలు, మండలాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే,జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం బీజేపీ కైవసం చేసుకోవాలి.

## సైన్స్ తోనే దేశ ప్రగతి..



సూర్యాపేట మార్చి 07:(విజన్ ఆంధ్ర)సైన్స్ తోనే దేశ ప్రగతి సాధ్యమయితుందని చైర్మన్ ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం సిటీ ఎలైట్ హైస్కూల్లో సైన్సు ఆవిష్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజ్ఞాన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్ర,సాంకేతిక పరికరాలను వినియోగించటం వలన అన్ని రకాల ఉత్పత్తులను పెంచి దేశాన్ని సుసంపన్నంగా మార్చవచ్చని తెలియజేశారు.విద్యార్థుల్లో దాగివున్న వినూత్న ఆలోచనలను వెలికితీయడానికి ఇలాంటి వేదికలు ఎంతో దోహదపడతాయన్నారు.శాస్త్ర సాంకేతిక అంశాలకు సంబంధించిన విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ నమూనాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిటీ ఎలైట్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ వి కిరణ్ కుమార్, సిటీ టాలెంట్ స్కూల్ హెచ్ఎం మురళీధర్, న్యూ విజన్ హై స్కూల్ హెచ్ఎం సుకృత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల సంరక్షణే ఆరోగ్యం డాక్టర్ కాట్రగడ్డ యమున



ఖమ్మం మార్చి 7 (విజన్ ఆంధ్ర) ఆరోగ్య సంరక్షణ కోసం డాక్టర్లు ఇచ్చే సలహాలను పాటించి ఆచరణలో పెడితేనే మనిషి జీవనశైలి దృఢంగా వుంటుంది అని నగర ప్రముఖులు డాక్టర్ కాట్రగడ్డ యమున, నున్నా నాగేశ్వరరావు, కె.రమేష్ పేర్కొన్నారు. శనివారం నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా మంచికంటి ఫంక్షన్ హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది. దీఎఖ మరియు జూవీ పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల శనివారం జరుగుతున్న నేపథ్యంలో శనివారం నాలుగు వందల పేషెంట్లకు బిపి, షుగర్, మూర్ఛ పేషెంట్లకు నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ప్రముఖ ఛాతీ వైద్య నిపుణులు కాంట్రగడ్డ యమున పలువురు పేషెంట్లకు ఈసీజీ , పి ఎఫ్ టి టెస్ట్ లు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊపిరితిత్తుల సంరక్షణే ఆరోగ్యానికి నిలువుటద్దం అని తెలిపారు. రెగ్యులర్ గా సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా మనిషి తన జీవిత కాలం ఎక్కువగా కొనసాగించే అవకాశం ఉంది అని తెలిపారు. సిగరెట్లు, మద్యం తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలి అని కోరారు. ప్రముఖ బ్యాంక్ ఎంప్లాయ్ కె.రమేష్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రతి నెలా పేదలకు ఉపయోగపడే విధంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం గొప్ప విషయం అని కొనియాడారు. తమ కుటుంబ నుంచి ఒక నెలకు సరిపడా మందులకు అయి ఖర్చును అందజేస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని ఆరోపించారు. వచ్చే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆరోగ్య రంగానికి నిధులు ఎక్కువ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీ గా వున్న పోస్ట్ లు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు ప్రయివేట్ ఆస్పత్రిలో జాయిన్ అయితే వాళ్ల ఆర్థికంగా చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ డాక్టర్లు సి భారవి, పి సుబ్బారావు, జెట్ల రంగారావు, అడపా జయశ్రీ, వినుషా ఆధ్వర్యంలో ఉచితంగా టెస్ట్ లు అనంతరం మందులు పంపిణీ చేశారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభం

### సుజాతనగర్ పీహెచ్‌సీలో వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

### ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.


### ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు : జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో మార్చి 08(విజన్ ఆంధ్ర)ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్ వైద్యులు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు ఈ వైద్య శిబిరాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు శిబిరాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రక్తపరీక్షలు, కీళ్ల సమస్యలకు సంబంధించిన పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు వంటి ఆరోగ్య పరీక్షలను ప్రజలు చేయించుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు.అవసరమైతే రోగులను కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి అక్కడ అందుబాటులో ఉన్న అన్ని ప్రధాన పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్, ఎక్స్-రే వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నందున అవసరమైన వారికి అక్కడ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలను దశల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు సుజాతనగర్, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిరోజు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చొప్పున ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, డెంటల్, ఆప్తమాలజీ వంటి ఆరు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు అవసరమైతే మెరుగైన చికిత్స కోసం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ ఉచిత వైద్య శిబిరాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు ఈ సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, తాసిల్దార్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ రమేష్, ఎంపీడీవో భారతి సంబంధిత శాఖల అధికారులు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ రంగంలో ఓబీసీలకు మరింత ప్రాధాన్యత కల్పించాలి

### - డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 7 విజన్ ఆంధ్ర గ్రామస్థాయి నుంచి రాజకీయం, పరిపాలన వ్యవస్థలో ఓబీసీలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలని డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగం జాతీయ అధ్యక్షుడు అనిల్ జైహింద్ ఆధ్వర్యంలో ఓబీసీ సముదాయాల సమస్యలపై కీలక సమావేశం జరిగింది. తెలంగాణలో ఓబీసీ సముదాయాల ప్రస్తుత పరిస్థితి, ఇప్పటివరకు జరిగిన పురోగతి, ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ నిర్వహించారు. సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి హోదాలో సంజీవ్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తున్నట్లు తెలిపారు. ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆలోచన విధానం మేరకు బడుగు, బలహీన వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం పనిచేద్దామని అన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో ఓబీసీ సెల్ ఇన్చార్జి రుద్ర సంతోష్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బైరి రవి క్రిష్ణ గౌడ్.. సరోజ దంపతుల షష్ఠి పూర్తి మహోత్సవం ఆశీర్వదించిన ప్రముఖులు

హనమకొండ జిల్లా ప్రతినిధి మర్చి 7 ( విజన్ ఆంధ్ర ) : బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి క్రిష్ణ. సరోజ దంపతుల షష్ఠి పూర్తి మహోత్సవం శనివారం హనమకొండ స్నేహనగర్ లోని ఎస్.వి కాన్వెన్షన్ హాల్ లొ అంగరంగా వైభవంగా జరిగింది. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్, బచ్చు ఆనందం,బోనగాని యాదగిరి గౌడ్, వరంగల్ శ్రీనివాస్,కార్పొరేటర్లు దాస్యం అభినవ్ భాస్కర్, జక్కుల రవి యాదవ్, గోపా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్, తాళ్ల పల్లి రవి, డాక్టర్ లక్ష్మి నారాయణ,కాసగాని అశోక్, చిర్ర సుమన్, డ్యాగల శ్రీనివాస్,వడ్డేపల్లి కి చెందిన ప్రజలు తదితరులు హాజరై రవి క్రిష్ణ. సరోజ దంపతులను ఆశీర్వదించారు.

# మధ్యవర్తిత్వం ద్వారా కేసులు సత్వర పరిష్కారం....

**రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ మీడియేషన్ & ఆర్బిట్రేషన్ కేంద్ర మెంబర్, బోర్డ్స్ ఆఫ్ గవర్నర్స్ సూరేపల్లి నంద**
**ఖమ్మం న్యాయ సేవా సదన్ లో న్యాయవాదులకు నిర్వహిస్తున్న 40 గంటల మీడియేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన హైకోర్టు జడ్జిలు**



ఖమ్మం బ్యూరో మార్చి -07 ( విజన్ ఆంధ్ర)మధ్యవర్తిత్వం ద్వారా కేసులు సత్వర పరిష్కారం లభిస్తుందని, ఇరుపక్షాలకు ఆమోదయోగ్యంగా సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ మీడియేషన్ & ఆర్బిట్రేషన్ కేంద్ర మెంబర్, బోర్డ్స్ ఆఫ్ గవర్నర్స్ సూరేపల్లి నంద తెలిపారు.రాష్ట్ర హైకోర్టు జడ్జిలు, తెలంగాణ మీడియేషన్ & ఆర్బిట్రేషన్ కేంద్ర మెంబర్, బోర్డ్స్ ఆఫ్ గవర్నర్స్ సూరేపల్లి నంద, కె. శరత్, ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జ్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి. రాజగోపాల్, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సిహెచ్. పంచాక్షరి లు శనివారం ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్ లో న్యాయవాదుల కోసం నిర్వహిస్తున్న 40 గంటల మీడియేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద మాట్లాడుతూలి కోర్టులలో పెరిగిపోతున్న పెండింగ్ కేసుల దృష్ట్యా మీడియేషన్ ద్వారా కొన్ని సమస్యలను ఇరు పక్షాలు స్నేహ పూరిత వాతావరణంలో పరిష్కరించుకోవడం చాలా కీలకమని అన్నారు. మీడియేషన్ ద్వారా త్వరగా న్యాయం లభించడంతో పాటు ఇరు పక్షాల మధ్య ఉన్న సంబంధాలు పాడవకుండా ఉంటాయని చెప్పారు. మీడియేషన్ యాక్ట్ ద్వారా ఈ ప్రక్రియకు చట్టబద్ధత కల్పించడం జరిగిందని అన్నారు. న్యాయవాదులకు మీడియేషన్ పై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో 40 గంటల కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మీడియేషన్ లో ఇరు పక్షాలు స్వచ్ఛందంగా పాల్గొనాల్సి ఉంటుందని, మీడియేటర్ తప్పనిసరిగా నిష్పక్షపాతంగా, గోప్యంగా వ్యవహరించాలని తెలిపారు. మీడియేషన్ కు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, న్యాయబద్ధంగా ఉన్న అంశాలు న్యాయవాదులకు తెలిపేందుకు ఈ శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, వ్యాపార విభేదాలు, సేవలకు సంబంధించిన కేసులు, చైల్డ్ కస్టడీ, తల్లితండ్రుల మేయింటెనెన్స్ కేసుల వివాదాలు మీడియేషన్ ద్వారా వేగంగా పరిష్కరించుకునే ఆస్కారం ఉంటుందని, క్రిమినల్ కేసులు, తీవ్రమైన ఆరోపణలు ఉన్న కేసులు మీడియేషన్ చేయరాదని అన్నారు. మీడియేటర్లు చాలా ఓపికతో ఇరుపక్షాల వాదనలు పూర్తిగా విని, ఇరు పక్షాలకు విన్ విన్ పొజిషన్ ఉండే విధంగా, ఇరు పక్షాలు అంగీకరించేలా సమస్య పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. సెక్షన్ 89 సిపిసి ప్రకారం మీడియేషన్ ద్వారా పరిష్కృతం అయ్యే కేసులను కోర్టులు రిఫర్ చేయాలన్నారు. రాష్ట్ర హైకోర్టు జడ్జి కె. శరత్ మాట్లాడుతూలి చిన్న, చిన్న కారణాలతో కేసులు చాలా రోజుల పాటు పెండింగ్ ఉంటున్నాయని, అటువంటి కేసులు లిటిగేషన్ పెంచకుండా మీడియేషన్ ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. మీడియేషన్ ఇరు వర్గాల అంగీకారంతో జరగాలని, ఏ ఒక్కరిని బెదిరించరాదని అన్నారు. రాష్ట్రంలో 10 శాతం మేరకు కేసులు మీడియేషన్ ద్వారా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ స్టేట్ సెక్రటరీ పంచాక్షరీ మాట్లాడుతూలి మీడియేషన్ నిర్వహించేందుకు ఆసక్తి కల్గిన 600 మంది న్యాయవాదులకు ఇప్పటివరకు శిక్షణ అందించామని, నేడు మరో 50 మంది న్యాయవాదులకు శిక్షణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 19 సంవత్సరాల అనుభవం గల మాస్టర్ ట్రైయినర్ లతో న్యాయ వాదులకు శిక్షణ అందుతుందని పేర్కొన్నారు. తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలలో మీడియేషన్ మన కంటె చాలా ముందు ఉన్నదని తెలిపారు. మీడియేషన్ ద్వారా న్యాయవాదులకు కూడా ఆదాయం లభిస్తుందని అన్నారు.ప్రిన్సిపల్ జిల్లా జడ్జి జి. రాజగోపాల్ మాట్లాడుతూలి చెన్నై నుంచి మాస్టర్ ట్రైయినర్లు న్యాయవాదులకు మీడియేషన్ కేసులు డీలింగ్ లో ప్రాక్టికల్ స్కిల్స్ అందించేందుకు వచ్చారని తెలిపారు. ఈ శిక్షణ వల్ల కుటుంబ వివాదాలు, మోటారు వెహికల్ ప్రమాదాల కేసులు, సివిల్ కేసులు లిటిగేషన్ పెంచకుండా ఏ విధంగా పరిష్కరించాలో అవసరమైన స్కిల్స్ అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, జిల్లా న్యాయమూర్తులు,న్యాయవాదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టు పట్టి అనుకున్నది సాధించిన గిరిజన బంజారా బిడ్డ

**కేరళ రాష్ట్రంలో కేరళ గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ గా ఉద్యోగం సంపాదించిన బి గోపాల్.**
**ప్రయత్నం మాత్రమే మనం చేయాలి ఫలితం దానంతట అదే వస్తుంది.**
**గోపాల్ తల్లిదండ్రులు.**



జూలూరుపాడు మార్చి 8 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామంలో ఐ బీ పీ ఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది ఉద్యోగం సంపాదించిన వంతులు తండా గిరిజన బంజారా బిడ్డ బి.గోపాల్ కేరళ రాష్ట్రంలో బ్యాంకులో ఉద్యోగం సంపాదించారు. ఆయన తల్లి దండ్రుల కష్టం మేనమామ ల ప్రోత్సాహం స్నేహితుల సంకల్పం ఇదే ఆయనను ఉద్యోగ ప్రయత్నంలో ముందుకు తీసుకువచ్చిన పట్టుదల అని ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు.జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామపంచాయతీ పంతులు తండా గిరిజన బంజారా బిడ్డ భానోత్ శత్రు పరోసన్ దంపతుల కుమారుడు గోపాల్ తన మేనమామ బాగా చదివి ఎం బీ బీ ఎస్ చేసి ఎముకల వైద్యులు అయ్యారు. చిన్నపడినుండి తల్లిదండ్రులు తమ మామ డాక్టర్ రామదాసును ఆదర్శంగా చూపి చదువు పట్ల అవగాహన కల్పించారు. పెద్ద మేనమామ డాక్టర్ రామదాసు తనతోపాటు తన కుటుంబ సభ్యులందరూ గొప్ప స్థానంలో ఉండాలని గొప్ప స్థానాలకు వెళ్లాలంటే చదువు ఒక్కటే మార్గం అని నిర్దేశించేవారు.చిన్న మేనమామ బీమా చదువు పట్ల కృషి పట్టుదల ఉంటే ఎంత పెద్ద ప్రయత్నాల నైన సునాయాసంగా దాటుకుంటూ ముందుకు వెళ్లొచ్చు అని తద్వారా మనం ఒకరికి మార్గదర్శకులుగా అవుతామని సూచించేవారు. తల్లిదండ్రుల కష్టానికి ఫలితంగా మేనమామలు సూచనల సలహాల తో గోపాల్ కేరళలోని కేరళ గ్రామీణ బ్యాంకు లో అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగం సంపాదించాను అని హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఉద్యోగం సంపాదించటానికి గల కారణాలు ఆయన మాటల్లో విందాం. పేదరికం నా చిరునామా అదృష్టాన్ని కంటే కష్టాన్ని నమ్ముకున్న నేను సాదాసీదా చిన్న కారు రైతు బిడ్డను మొదట మా అమ్మ నాన్న ప్రేమ అభిమానాలు వారి కష్టం , చదువు పట్ల అవగాహన లేకపోయిన చదువు కుంటే మాత్రం గొప్పవాడు అవుతాడని నమ్మకం నా చదువుపై వారు చేసిన కష్టం నా ఉద్యోగ ఫలితం, దీనికి తోడు మా పెద్ద మేనమామ డాక్టర్ రామదాసు నా చదువుపై ఆర్థికంగా మానసికంగా నన్ను బలంగా నిలబెట్టారు. మా చిన్న మేనమామ మాలోత్ బీమా తను నా చదువు పట్ల తీసుకున్న శ్రద్ధ ఆయన చేసిన కృషి ఫలితమే ఉద్యోగ ఫలం , నాకంటే చిన్నవాడైనా మా తోబుట్టు నా తమ్ముడు గణేష్ ఇచ్చిన ధైర్యం నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించింది. ఇవే కాక మా గ్రామంలో ఉన్న నా చిన్ననాటి స్నేహితులు వారి ప్రోత్సాహ బలం నన్ను ఒక ప్రయోజకుడ్ని చేశాయి. నా ఉద్యోగానికి ప్రత్యక్షంగా పరోక్షంగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . చివరగా ఒక్క మాట కష్టాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరూ ప్రతిఫలాన్ని అందుకుంటారనే నా నమ్మకం.

## హెచ్ పివి టీకా మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచం




సూర్యాపేట మార్చి 07:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట జిల్లాలో బాలికల ఆరోగ్య రక్షణ కోసం హెచ్‌పీవీ టీకాకరణ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పెండెం వెంకట రమణ తెలిపారు. 14 సంవత్సరాలు పూర్తిచేసి 15 సంవత్సరాలు పూర్తి కాని బాలికలకు ఈ టీకాను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా ఆసుపత్రి, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి ఏరియా ఆసుపత్రులు నడిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. కె. కోటి రత్నం మాట్లాడుతూ, జిల్లాలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. సూర్యాపేట జిల్లా మొత్తం జనాభా 11,96,409 ఉండగా, అందులో 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలు పూర్తి కాని బాలికలు సుమారు 1 శాతం ఉంటారని అంచనా వేయగా, మొత్తం 11,964 మందికి ఈ టీకా అవసరం ఉంటుందని చెప్పారు.నిర్దిష్ట ప్రమాణాలను పాటిస్తూ శిక్షణ పొందిన వైద్య సిబ్బంది ద్వారా టీకా ఇవ్వనున్నట్లు వివరించారు. స్త్రీలలో ప్రాణాంతకంగా మారే గర్భకోశ కంఠపు క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం ఈ హెచ్‌పీవీ హ్యూమన్ పాపిలోమావైరస్ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అందువల్ల తల్లిదండ్రులు తమ బాధ్యతగా 01జనవరి 2011 నుండి 31మార్చి 2012 మధ్య జన్మించిన అర్హత గల బాలికలను సంబంధిత వ్యాక్సినేషన్ కేంద్రాలకు తీసుకువెళ్లి టీకా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. టీకా తీసుకునే సమయంలో బాలికలు జనన తేదీ నిర్ధారణకు సంబంధించిన ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావాలని, తల్లి లేదా తండ్రి సమక్షంలో సమ్మతి పత్రం సమర్పించి టీకా తీసుకోవాలని సూచించారు. అలాగే వచ్చే నెల నుంచి జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా కూడా ఈ టీకా అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. టీకా గురించి ఎలాంటి అపోహలు లేదా సందేహాలు ఉంటే సమీప ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, ఎన్‌జీఓ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బందికి సహకరించి జిల్లాలో 100 శాతం టీకా జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు

### సూర్యాపేట జిల్లా ఎస్పి కె నరసింహ



సూర్యాపేట మార్చి 07:(విజన్ ఆంధ్ర)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా జిల్లా ఎస్పి నరసింహ జిల్లా లోని మహిళలందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు గౌరవం,సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.నేటి తరం మహిళలు విద్య,ఉద్యోగం,వ్యాపారం,క్రీడలు, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.మహిళల భద్రత రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.మహిళల భద్రత కోసం ప్రభుత్వం పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాల్లో షీ టీమ్,కళ జాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.మహిళలు తమ హక్కులు,చట్టాలు మరియు భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్






వైరా , మార్చి - 07 ( విజన్ ఆంధ్ర)పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. శనివారం వైరా, కొణిజర్ల, మండలాలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైరా మండలం కేంద్రంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డా. కాపా చంద్రకళ, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఆంగన్‌వాడీ కేంద్రాలు, వార్డులలో పేరుకపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, రోడ్డు ప్రక్కన డ్రెయినేజీ మురుగు తొలగించే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. శిధిలావస్థలో ఉన్న అంగన్ వాడీ కేంద్రం కు నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.వైరాలో 100 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో ఒక సవాలుగా స్వీకరించి విజయవంతం చేయాలని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన అంశాలను ఈ కార్యక్రమంలో పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమం ద్వారా 99 రోజులకు ముందు, 99 రోజుల తర్వాత ఖచ్చితమైన ప్రత్యేక మార్పు కనబడే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుకున్న వారి వివరాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు.కలెక్టర్ తన పర్యటనలో కొనిజర్ల మండలం పెద్దగోపతి లో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు.

# చెత్తపై సమరం.. స్వచ్ఛతే లక్ష్యం!

### 99 రోజుల కార్యాచరణను విజయవంతం చేయాలి

### ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపు





వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : పరిసరాలు పరిశుభ్రంగాఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని, కాబట్టి "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా ప్రతి ఒక్కరు పరిశుభ్రత కోసం నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా వనపర్తి పట్టణంలోని ఎకో పార్క్ సమీపంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొని స్వయంగా శ్రమదానం చేసి పార్క్ పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ తట్టలు పట్టుకొని చెత్తను పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇల్లు ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత ద్వారా అనేక రకాల సీజనల్ వ్యాధులను నివారించవచ్చని అన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్వచ్ఛమైన పరిసరాల నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ సీతారాం, సిపిఓ హరికృష్ణ, డివైఎస్ఓ సుధీర్ రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 'గివ్ టు గెయిన్' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఫెర్నాండెజ్ హాస్పిటల్స్



హైదరాబాద్, మార్చి 07 (విజన్ ఆంధ్ర) : మహిళలు తమ ఆరోగ్యం, శ్రేయస్సుపై పెట్టుబడి పెట్టాలని ఫెర్నాండెజ్ హాస్పిటల్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2026 సందర్భంగా దీనిని ప్రోత్సహించేలా 'గివ్ టు గెయిన్' అనే థీమ్‌తో నెల రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు, పిల్లల సంరక్షణకు అంకితమైన ఫెర్నాండెజ్ హాస్పిటల్ హైదరాబాద్‌లోని ఫెర్నాండెజ్ ఆసుపత్రులు అన్నింటిలో ప్రసూతి సంరక్షణ, గైనకాలజీ సంప్రదింపులు, నివారణ టీకాలపై ప్రత్యేక ప్రయోజనాలను 20 శాతం తగ్గింపుతో ఏప్రిల్ 30 వరకు అందిస్తున్నట్లు చెప్పారు. మహిళలు ఒకరికొకరు తోడ్పడుతూ వైద్య సేవలు పొందేలా ప్రోత్సహించడానికి ఫెర్నాండెజ్ హాస్పిటల్ 'పాస్ ఇట్ ఫార్వర్డ్' కన్సల్టేషన్‌ను ప్రవేశపెట్టిందన్నారు. దీని ద్వారా గైనకాలజీ సంప్రదింపుల కోసం వచ్చే మహిళలకు ఒక వోచర్ లభిస్తుందని, దీనిని వారు ఫెర్నాండెజ్ హాస్పిటల్‌కు కొత్తగా వచ్చే మరో మహిళకు బహుమతిగా ఇవ్వొచ్చని, తద్వారా ఉచిత కన్సల్టేషన్ లభిస్తుందన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 7 (విజన్ ఆంధ్ర) సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని బీఈడీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని, అందువల్ల విద్యార్థులు తమ చదువులో నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా, బీఈడ్ కళాశాల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. కళాశాలకు కొత్త భవనం నిర్మాణంతో పాటు అధునాతన సదుపాయాలతో కూడిన సరికొత్త లైబ్రరీని అందుబాటులోకి తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు మెరుగైన విద్యను పొందేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర కాలంలోనే ఈ కళాశాల నుంచి ఎంతో మంది ఉపాధ్యాయులు తయారై రాష్ట్ర వ్యాప్తంగా సేవలందిస్తు న్నారని, ఈ కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ నేటి విద్యార్థులు కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. త్వరలో డిఎస్సీ జరిగే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ ఎస్ శేఖర్, నాయకులు లీడర్ రఘు , కళాశాల పర్యవేక్షకులు కె.రామకృష్ణరావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ రాగా స్కూల్‌లో ప్రత్యేక వేడుకలు

కొత్తగూడెం బ్యూరో మార్చి 08 (విజన్ ఆంధ్ర)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ రాగా ప్లే & హై స్కూల్‌లో శనివారం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 52వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ కళావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బానోత్ కళావతిని స్కూల్ డైరెక్టర్ మల్లారపు కవిత పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం డైరెక్టర్ మల్లారపు కవితను కార్పొరేటర్ బానోత్ కళావతి ధన్‌రాజ్ దంపతులు సన్మానించారు.అనంతరం మహిళా ఉపాధ్యాయులు, మహిళా పేరెంట్స్ కోసం "సరదా సరదాగా" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పలు సరదా గేమ్స్, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆనందపరిచారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి మహిళకు చీరలు, కుంకుమ భరిణి, పువ్వులు, స్వీట్లు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, సర్వేశ్వరరావు, రాజ్‌కుమార్, కీర్తి, పుష్పలత, అనుష, శ్రావణి, అన్నపూర్ణ, భువన, సుష్మా, కవిత, రేష్మా తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలి

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, మార్చి 7 విజన్ ఆంధ్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శనివారం బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 17, 32, వార్డుల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి దశలవారీగా అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని, ప్రజల చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం లో సమయపాలన పాటించాలి ఈ సందర్భంగా 17వ వార్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు మరియు సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం రాంనగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పనులను పరిశీలించి వాటిని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు నిలిహారిక, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్

### ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ఉమ్మడి జిల్లా సన్నహాక సమావేశంలో పాల్గొన్న జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

నల్లగొండ ఆర్ సి, మార్చి 07 (విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక పై నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పేరుమీద ముఖ్యమైన 10 అంశాల వారిగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని ,పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైల్ పరిష్కారంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా పెండింగ్ ఫైల్లను సైతం పరిష్కరించాలన్నారు. రైతులకు సంబంధించిన అంశాలు, సంక్షేమ కార్యక్రమాలు, మహిళలు, చిన్నపిల్లల భద్రత, రోడ్డు ప్రమాదాలు తదిత అంశాలపై ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతినిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలలో అనేక మంది చనిపోతున్నారని, అలా జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులన్నిటిని సోమవారం లోపు రాష్ట్ర ప్రభుత్వం క్లియర్ చేయనుందని మంత్రి వెల్లడించారు. ఏప్రిల్ నుండి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయంలో భాగంగా సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలని, ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఐటిపాముల గ్రామంలో 50 మంది స్వయం సహాయక మహిళా సంఘ లబ్ధిదారులకు 50 లక్షల రూపాయలను ఇచ్చి వారికి స్వయం ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు .



2028 జూన్ నాటికి ఎస్ఎల్ బీసీ ద్వారా సాగునీటి అందిస్తామని, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు సాగునీరు అందించే ప్రధాన కాలువల ఎత్తు 436 స్థాయి ఉండేలా చర్యలు తీసుకుంటామని, మూసిని ప్రక్షాళన చేసి తీరుతామని, జిల్లా కలెక్టర్లు నెలలో 15 రోజులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, నిరంతరం తనిఖీలు ,పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చూడాలని, రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు, ఇతర కార్యక్రమాలను సవ్యంగా అమలు చేసేలా చూడాలని, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని చెప్పారు .ఇప్పటివరకు గ్రామాలు ,మున్సిపాలిటీలలో ప్రజాప్రతినిధులు లేని కారణంగా అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, మహిళలు, పిల్లలు ,బాలికల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. తమ ప్రభుత్వం ప్రజల కోసం అంకితమై పనిచేస్తుందని, ఎల్లప్పుడూ తాము ప్రజలకు అందుబాటులో ఉంటామని, ఏ సమస్య వచ్చినా గ్రామసభల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని,తాము ప్రజలకు అండగా నిలుస్తామని మంత్రి వెల్లడించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్ సి,ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలాన్ని ప్రజలకు చేరాల్సిన అవసరం ఉందని, అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పథకాలను పేద ప్రజలకు అందేలా చూడాలని, ప్రభుత్వ ఆదేశాలను ఎవరు ఉల్లంఘించవద్దని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక అమలుపట్ల నిర్లక్ష్యం వహించవద్దని, ప్రభుత్వం పేద ప్రజల కోసం రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ఇవన్నీ కూడా ప్రజల వద్దకు నేరుగా వెళ్లేలా కార్యక్రమాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆయా షెడ్యూల్ తేదీలవారీగా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అధికారులు అందరూ బాధ్యతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వాట్సాప్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, అలాగే జిల్లా కలెక్టర్లు సైతం కార్యక్రమాన్ని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, ఏ రోజు చేసిన కార్యక్రమాలు ఆ రోజు నివేదిక రూపంలో రూపొందించాలని చెప్పారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా మొదటి అంశమైన పరిశుభ్రత లో భాగంగా గ్రామపంచాయతీలకు గతంలో ఇచ్చిన ట్రాక్టర్లన్నీ సద్వినియోగం అయ్యేలా వినియోగంలోకి తీసుకురావాలని, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా జిల్లా కలెక్టర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ,పాఠశాలల్లో విద్యార్థులు ,టీచర్ల సంఖ్య క్రమబద్ధీకరించాలనిజ్ రైతులకు యూరియా సమస్య లేకుండా సక్రమంగా యూరియా అందేలా చూడాలని, సోలార్ విద్యుత్ పై ప్రజలు, రైతులను చైతన్యం చేయాలని, వేసవిలో విద్యుత్ కొరత రాకుండా సోలార్ విద్యుత్ ఉపయోగపడుతుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో సరైన ఫలితాలను రావడంతో పాటు ,ప్రజల నుండి మంచి ఆదరణ వస్తుందని తెలిపారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ,అధికారుల సమన్వయంతోనే ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతమవుతుందని, ప్రతి గ్రామంలో ప్రభుత్వం అమలు చేయనున్న పది అంశాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లేలా చూడాలని, ప్రభుత్వ పథకాలన్నీ పేదలకు అందేలా చూడాలని ,గ్రామాలలో లో వోల్టేజ్ సమస్య ,తాగునీటి సమస్య రాకుండా చూడాలని, ఇందిరమ్మ ఇళ్లలో ఎల్ వన్, ఎల్ టు, సమస్యలను పరిష్కరించాలని ,మిషన్ భగీరథ కింద అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని తాగునీటి సమస్య లేకుండా చూడాలని, ఎమ్మెల్సీ నెల్లికంట సత్యం, శంకర్ నాయక్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నల్గొండ మేయర్ చైతన్య బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి, జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ఆదేశించడం జరిగిందని ,ఇందులో భాగంగా 5 స్థాయిలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా 10 ప్రధాన అంశాలపై కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, నల్గొండ ఎస్ పి శరత్చంద్ర పవార్ లు మాట్లాడారు . ఈ సమావేశానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలో అదనపు కలెక్టర్లు, అన్ని జిల్లాల అధికారులు, తదితరులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమావేశానికి హాజరైన వారందరి చేత ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రతిజ్ఞ చేయించారు.

## సోమశిల వద్ద కృష్ణా నదిపై హైటెన్షన్ బ్రిడ్జి నిర్మాణానికి అటవీ శాఖ అనుమతి

### హైదరాబాద్తిరుపతి దూరం 80 కి.మీ తగ్గనుంది

### – బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 7 (విజన్ ఆంధ్ర): ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల మధ్య సోమశిల వద్ద కృష్ణా నదిపై నిర్మించనున్న హైటెన్షన్ బ్రిడ్జి పనులకు కేంద్ర అటవీ శాఖ నుంచి అనుమతి లభించిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు అమలుకు అటవీ శాఖ 24.66 హెక్టార్ల అటవీ భూమిని వినియోగించుకునేందుకు అనుమతి మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత హైదరాబాద్ నుండి తిరుపతి వరకు ప్రయాణ దూరం సుమారు 80 కిలోమీటర్ల మేర తగ్గనుందని, దాంతో ప్రయాణ సమయం తగ్గి ప్రజలకు, ముఖ్యంగా భక్తులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని ఆయన తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడే ఈ ముఖ్యమైన ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడంలో సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, అటవీ శాఖ అధికారులకు భండారి శాంతికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నల్గొండ మేయర్ చైతన్య బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి, జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ఆదేశించడం జరిగిందని ,ఇందులో భాగంగా 5



స్థాయిలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా 10 ప్రధాన అంశాలపై కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, నల్గొండ ఎస్ పి శరత్చంద్ర పవార్ లు మాట్లాడారు . ఈ సమావేశానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలో అదనపు కలెక్టర్లు, అన్ని జిల్లాల అధికారులు, తదితరులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమావేశానికి హాజరైన వారందరి చేత ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రతిజ్ఞ చేయించారు.

## మహిళా సాధికారతకు ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

### ముందస్తు పరీక్షలతో వ్యాధులను నివారించవచ్చున్న కేర్ హాస్పిటల్స్ వైద్యులు

హైదరాబాద్, మార్చి 07 (విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేర్ హాస్పిటల్స్ వైద్యులు మహిళలు జీవితంలోని ప్రతి దశలో తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్లో సీనియర్ కన్సల్టెంట్ ప్రసూతి, గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ ముత్తినేని రజిని, సీనియర్ కన్సల్టెంట్ హై రిస్క్ ప్రసూతి, గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ క్రాంతి శిల్ప, సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ సతీష్ పవార్ మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్తలు, సమయానికి ఆరోగ్య పరీక్షలు, అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించడం ద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చని వారు తెలిపారు. అలాగే పోషకాహార లోపం కూడా మహిళల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తోందన్నారు. భారత్లో మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ అత్యధికంగా గుర్తించబడుతున్న క్యాన్సర్గా మారిందని తెలిపారు. అలాగే సర్వికల్ క్యాన్సర్ కూడా మహిళలలో మరణాలకు ప్రధాన కారణంగా



కొనసాగుతోందని చెప్పారు. అలాగే హైదరాబాద్ వంటి నగరాల్లో మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, వ్యాయామం లేకపోవడం వల్ల మహిళల్లో హార్మోన్ సమస్యలు, మెటబాలిక్ వ్యాధులు, జీవనశైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని వైద్యులు తెలిపారు.

## విద్యార్థులువిద్యతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలి

సంగారెడ్డి జిల్లా విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను ప్రతిభ చాటాలని ప్రిన్సిపల్ శ్రీమతి ప్రీతి పేర్కొన్నారు. సదాశివపేట జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్లో నిర్వహించిన స్కూల్ ఎక్స్పోలో క్రీడలపై ప్రత్యేక ప్రాజెక్ట్ ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్ విద్యార్థుల్లో క్రీడల ప్రాముఖ్యత, శారీరక దృఢత్వంపై అవగాహన పెంచుతుందని స్పష్టం చేశారు. శారీరక విద్య ఉపాధ్యాయులు సాయి కిరణ్ మార్గదర్శకత్వంలో ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు కాగా, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. సైన్స్ టీచర్ రాణా ప్రతాప్ విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు. కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, మరియు డైరెక్టర్ అమరేంద్ర రెడ్డి, స్కూల్ ఎక్స్పో విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్

ములుగు మార్చి 07(విజన్ఆంధ్రప్రతినిధి ): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో పత్తిపల్లి రోడ్డు వద్ద విద్యుత్ లైన్ లను, జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని, మిషన్ భగీరథ, ఇర్రిగేషన్ కార్యాలయాలను, లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు మున్సిపాలిటీ పత్తిపల్లి రహదారి హాస్పటల్ నుంచి తోపుకుంట వరకు రోడ్డు విస్తరణలో సీసీ రోడ్డు లో ఉన్న విద్యుత్ లైన్ షిఫ్టింగ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లైన్ షిఫ్టింగ్ చేసే సమయంలో సంబంధిత కౌన్సిలర్, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని పరిశీలించి త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని, వంటగదిని, భోజనం, స్టోర్ రూమ్, కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యాలయ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. వసతి గృహంలో భోజన సదుపాయాలు , ఉపాధ్యాయుల పనితీరు, వసతుల కల్పన గురించి స్వయంగా విద్యార్థులను అడిగి వివరాలను





తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో జిల్లా ను మొదటి స్థానంలో నిలపాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్రం లోని ఇర్రిగేషన్, మిషన్ భగీరథ కార్యాలయాలను నీటి నాణ్యత ప్రయోగశాలను పరిశీలించి పెండింగ్ ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని కార్యాలయ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కేంద్రం లోని నూతన కలెక్టరేట్ ఎదురుగా ఉన్న స్థలంలో లైసెన్సుడ్ సర్వేయర్ల ప్రాక్టికల్ గా భూ సర్వే చేస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి, డిజిటల్ సర్వే పరికరాల పనితీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సర్వే చేసే క్రమంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీవో వెంకటేష్, ఎలక్ట్రిసిటీ డి ఈ ఈ నాగేశ్వరరావు, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, ములుగు తాహసిల్దార్ విజయభాస్కర్, విద్యాలయ ప్రిన్సిపల్ నర్మదా భాయ్, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై హత్యాయత్నం కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసిన కొత్తగూడెం 1టౌన్ పోలీసులు



కొత్తగూడెం బ్యూరో మార్చి 08(మిషన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నెహ్రూ బస్తి రైలు పట్టాల సమీపంలో ఈ నెల 4వ తేదీన జరిగిన హత్యాయత్నం ఘటనలో ఐదుగురిని కొత్తగూడెం 1టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నరేష్ కోరి (40) అనే వ్యక్తి రైలు పట్టాల వద్ద ఉన్న కిరాణా దుకాణం దగ్గర తన స్నేహితుడితో మాట్లాడుతుండగా నాతరి శ్రీనాథ్, లోకేష్, శివ సంజయ్, వసుకుల ఉదయ్, నాతరి రాజేశ్వరరావు ఏ ఐలయ్య కలిసి అతనిపై దాడి చేశారు. రోకలి బండతో నరేష్ తలపై బలంగా కొట్టడంతో అతను తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. తలకు పలుచోట్ల గాయాలు కావడంతో అతన్ని చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. దాడికి కారణంగా నెహ్రూ బస్తీ ప్రాంతంలో ఉన్న ఇల్లు వివాదం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిర్మల అనే మహిళకు చెందిన రెండు అంతస్తుల భవనాన్ని నాతరి రాజేశ్వరరావు ఏ ఐలయ్య కొన్ని నెలల క్రితం ఆక్రమించి నివాసం ఉంటున్నాడు. నిర్మల అతని వద్ద నాలుగు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నట్లు తెలిసింది. అనారోగ్య కారణాల వల్ల నిర్మల ఆ ఇంటిని ఖాళీ చేసి వెళ్లడంతో అప్పు డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో గత 18 నెలలుగా ఐలయ్య కుటుంబంతో అక్కడే ఉంటున్నాడు. ఈ విషయంలో నిర్మలకు నరేష్ మద్దతు ఇస్తున్నాడనే కక్షతో నింది తులు ఉద్దేశ పూర్వకంగా నరేష్పై దాడి చేసినట్లు పోలీ సులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఐదుగురు నింది తులను శనివారం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు కొత్తగూడెం 1టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు..

# గ్రామ పరిపాలన పై అవగాహన కలిగి ఉండాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ములుగు మార్చి 07;విజన్ ఆంధ్ర ప్రతినిధిశనివారం: వెంకటాపూర్ మండల కేంద్రంలో మంత్రి సీతక్క నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుగా మండల కేంద్రానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి వెంకటాపూర్ మండలం లక్ష్మి దేవి పేట గ్రామము లో ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో మహిళ సమాఖ్య భవన నిర్మాణ పనులకు, ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో గ్రామ పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు 17 లక్షల 50 వేల రూపాయల నిధులతో అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణాలను 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన పూసల యాదమ్మ కుమారస్వామి గారి ఇందిరమ్మ ఇంటి కి గృహప్రవేశం చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామ పరిపాలనపై ప్రజాప్రతినిధులకు నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీ సమావేశాలలో తరచూ పాల్గొంటూ తమ వార్డు సమస్యలపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని తెలిపారు. గతంలో ప్రతి గ్రామంలో శ్రమదానం అనే కార్యక్రమాన్ని నిర్వహించుకునే వాళ్లమని గుర్తు చేస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అవసరమైనప్పుడు ప్రజాప్రతినిధులు తమ వార్డులతో పాటు గ్రామంలో పారిశుద్ధ్య పనులు, శ్రమదానం వంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు.

# మహిళా ఉద్యోగులందరూ క్రీడల్లో పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, మార్చి 07,(విజన్ ఆంధ్రా); మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో మహిళా ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో, కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన క్రీడ పోటీలను, శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, మహిళలందరూ ప్రతిరోజు క్రీడలను ఆడాలని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళా ఉద్యోగులకు లెమన్ స్పూన్, క్యారం బోర్డ్, చెస్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### నేడు మహిళా దినోత్సవం...సందర్భంగా జిల్లా ఆదర్శ నీయ మహిళల పై ప్రత్యేక కథనం

## అనాధ మృత దేహాలకు అంత్యక్రియలు

## ఆనాధలుగా మృత్యు ఒడి లోకి జారుతున్న విధి వంచితులకు పెద్ద దిక్కు...శశికళ అక్క



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 07,( విజన్ ఆంధ్ర) శవం అని భయపడే ఈ రోజుల్లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో అనాధ శవాలకు అంత్యక్రియలు చేస్తున్నారు మానవ సేవే మాధవ సేవ సమితి సభ్యులు... అందులో ముఖ్యంగా శశి కళ చౌహాన్ అనే మహిళ.ఎవరు పట్టించుకోని అనాధ శవాలను అంత్యక్రియలకు తీసుకెళ్తున్న దృశ్యలను చూసి చలించి పోయారు శశి కళ.అలాంటి మృత దేహాలకు అంత్యక్రియలు చేయడానికి మానవ సేవే మాధవ సేవ సమితి ని ఏర్పాటు చేశారు.ఆరుగురు కలిసి 2016లో ఏర్పాటు చేసిన సమితిలో ప్రస్తుతం 20సభ్యులు చేరారు.ఆనాధలు, మతి స్థిమితం లేని సుమారు 120 మృతదేహలకు అంత్య క్రియలు చేశారని చెప్పారు.అనాధ శవం ఏదైనా వెనుకడుగు వేయకుండ వాటికి అంత్య క్రియలు చేస్తున్నారు. వీటిలో వివిధ అనారోగలతో మృతి చెందిన వారు ఉంటారు. కరోనా సమయం లో ఎవరు ముందుకు రాని సమయంలో వాటికీ సైతం స్వంత ఖర్చులతో అంత్యక్రి యలు చేసినట్లు చెప్పారు.మానవసేవే మాధవ సేవ సభ్యుల్లో చౌహాన్ శశికళ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్నారు. చిందాం దేవిదాస్ పోలీస్ శాఖ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వ హిస్తున్నారు. వీరిద్దరివీ క్షణం తీరిక లేని కొలువులే అయినా సరే ఉద్యో గానికి న్యాయం చేస్తూనే సంస్థ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సమితిలోని సభ్యులందరు కూడా చిరు ఉద్యోగులే....

# ములుగు మున్సిపాలిటీ ప్రజల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడినందుకు గ్రంధాలయ చైర్మన్ బేషరతుగా ములుగు ప్రజలకు క్షమాపణ చెప్పాలి

ములుగు మార్చి 07;విజన్ ఆంధ్ర ప్రతినిధి ములుగు ప్రజలు ఎవరి గురించి ఏమీ అనుకుంటున్నారో అందరికీ తెలిసిన విషయమే ములుగు మున్సిపాలిటీ టెండర్లకు గ్రంధాలయం చైర్మన్ కు ఎటువంటి సంబంధం ఉందో అర్థం కావడం లేదు.. మేము గ్రంథాలయం కు సంబంధించిన ఫండ్స్ గురించి అడిగామా ? ఆయన అంతలా ఉలిక్కి పడడానికి కారణం ఏమిటో అర్థం కావడం లేదు. ములుగు మున్సిపాలిటీ పురపాలక సంఘం అనేది ఆయనకు సంబంధించిన శాఖ కాదు , దీని గురించి ఎందుకు జోక్యం చేసుకుంటున్నారు అర్థం కావటం లేదు మేము ప్రత్యేకించి ఏ రాజకీయ పార్టీని , వ్యక్తిగతంగా దూషించినట్టు మాట్లాడలేదు ఇది రాజకీయ చర్చ కాదు. ములుగు మున్సిపాలిటీలో అభివృద్ధి ఫండ్స్ అనగా మున్సిపాలిటీ ప్రజలకు సంబంధించిన సొత్తు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను కాబట్టి ఎక్కడెక్కడ ఏమేమి అభివృద్ధి పనులు చేయాలో ?వాటి మీద అవగాహనతో ఫండ్స్ ను అభివృద్ధికి ఉపయోగించే విధంగా అధికారం కౌన్సిలర్లకు ఉంది. ఆ బాధ్యతతోనే గౌరవ కలెక్టర్ కు ములుగు మున్సిపాలిటీ కమిషనర్ కు మా విన్నపాన్ని తెలియజేసుకున్నాము. కొంతమంది అంతా నాకే తెలుసు అనే ఉద్దేశంతో అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. మున్సిపాలిటీలలో టెండర్ ప్రక్రియ చేపట్టాలంటే దాని కంటే ముందుగా మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు ప్రతిపాదించాలి. గ్రంధాల చైర్మన్ చెప్పినట్టు19-1-2026 రోజున ములుగు మున్సిపాలిటీ బాడీ ఏర్పడలేదు కావున నిధులను పక్కదారి పట్టించే విధంగా వారి ఇష్టానుసారంగా హడావుడిగా టెండర్లను పిలిచినారు .ఆ టెండర్లలో ఎవరు ముందుకు



రాకపోవడం వల్ల అదే టెండర్లను రెండవసారి 26-2-2026-27-2-2026 మరలా రెండవసారి టెండర్లను పిలవడం జరిగింది అప్పటికి ములుగు మున్సిపాలిటీ జనరల్ బాడీ ఏర్పడింది అందరూ విధులలో ఉన్నారు .అయినా కూడా అసలు టెండర్ల పూర్తి వివరాలు పనుల బడ్జెట్ తెలుపకుండా టెండర్లను రీ కాల్ చేసినారు.. టెండర్లను ఎప్పుడైనా ఏ కారణం తో నైనా క్యాన్సల్ చేసి ఆయ పనుల బడ్జెట్ మీద పున: సమీక్షించి మరల టెండర్లను పిలిచే అవకాశం డిపార్ట్మెంట్కు ఉంటుంది.. అదే అధికార బాధ్యత కొత్తగా ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్లకు ఆయా పనులపై బడ్జెట్ పై పునసమీక్షించి టెండర్లకు మరల పిలవాలని తెలుసుకోవడం జరిగింది. దానిలో మాకు అవగాహన లేనిది ఏముంది గ్రంథాల చైర్మన్ ఇష్టానుసారంగా మాట్లాడిన అవసరం ఏముంటుంది..తెలంగాణ లో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ పూర్వపు టిఆర్ఎస్ పార్టీ పిలిచిన టెండర్లను రద్దుచేసి మరల కొత్తగా టెండర్లను పిలిపించింది మీరు కాదా? ఇయ్యాలే అన్ని మరిచిపోయి అన్ని తెలుసు అనే విధంగా గ్రంధాల చైర్మన్ మాట్లాడుతున్నారు. ఉన్నత చదువులు చదివిన వారికి కేటాయించే గ్రంధాల చైర్మన్ పదవి లారీ క్లీనర్ కు ఇస్తే ఇలాగే అవగాహన లేకుండా మహిళల కౌన్సిలర్స్ ను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు.. నీవు పూర్వం ఏమి చేసేవాడివో ములుగు ప్రజలకు తెలుసు - ప్రభుత్వం ఏర్పడ్డాక ఏమి చేస్తున్నావో తెలుసు - ప్రభుత్వం పోతే మరల ఏం చేస్తావో? ములుగు మున్సిపాలిటీ ప్రజలందరికీ పూర్తిగా తెలుసు ములుగు ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు.. ములుగు మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్ల మీద ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదు నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే మున్సిపాలిటీ ప్రజలు తగిన గుణపాఠం తో బుద్ధి చెబుతారు.. ఇకనైనా ఎవరి పనులు వారు చేసుకపోతే మంచిదని ములుగు మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్ గా హెచ్చరిస్తున్నాము...ఈ కార్యక్రమం లో 2 వార్డు కౌన్సిలర్ కోయిల.లక్ష్మి. 7వార్డు కౌన్సిలర్ బైకాని సునీత ఓదెలు. 15 వార్డు కౌన్సిలర్ రెసోజు పద్మ వేణుగోపాల చారి.17 వార్డు గోనెల భరత్ కుమార్.18 వార్డు బై కానీ అనూష సాగర్ పాల్గొన్నారు..

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అవగాహన కల్పన



నిర్మల్ జిల్లా, మార్చి 07,(విజన్ ఆంధ్రా);పధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు శనివారం, పట్టణంలోని హోటల్ మారుతి ఇన్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం గురించి వివరాలను లబ్ధిదారులకు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రుణాల పథకాలు అన్నిటిని అర్హులైన వారు సద్వినియోగపరుచుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఉన్నతికి ఎన్నో రకాలైన పథకాలను అమలుపరుస్తున్నాయని అన్నారు. పేద ప్రజలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో ఎదిగేలా ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని చెప్పారు. ఈ పథకాల ద్వారా లబ్ధిదారులు ఉపాధి పొందడమే కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించేలా ఎదుగుతారని తెలిపారు. ప్రభుత్వాలు అందించే పథకాలకు సంబంధించి అవసరమైన మెలుకువలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇండియన్ పోస్ట్స్ మేనేజర్ వీరస్వామి, పోస్టల్ ఇన్స్ పెక్టర్ రాజేంద్ర యాదవ్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మేనేజర్ దినేష్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టి పి యు ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు



ములుగు మార్చి 07;విజన్ ఆంధ్ర ప్రతినిధిపట్టణ కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు టీపీయూఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ముఖ్యఅతిథిగా డీఈవో హాజరై మాట్లాడుతూమహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపి రేపటి తరం అంతా శక్తివంతమైన తరం కావాలంటే అది మహిళలే ద్వారనణే అవుతుందన్నారు. టిపియూఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు వాంకుడోతి జ్యోతి మాట్లాడుతూ. ..... మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఒక శివాజీని, రాణి రుద్రమదేవిని తయారు చేసింది కూడా మహిళలే అన్నారు. స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ పుష్ప మాట్లాడుతూ.... అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎలా ఆవిర్భవించింది ,మహిళా హక్కులు ఎలా సాధించబడ్డాయి అనే విషయాన్ని వివరిస్తూ మహిళలు ముఖ్యంగా వారి కుండే ఆటువంటి వారి హక్కులను సాధించుకోవాలని ఎక్కడ వెనుకడుగు వేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో టి పి యు ఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె రవీందర్ , కోశాధికారి రాజు రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్ల కుమార్ ,ఏ సంపత్ ,బద్రు నాయక్, కొత్తపెల్లి పోషన్న, వెంకటలక్ష్మి ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

## కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రతి జర్నలిస్టు కు ఇండ్లు ఇవ్వాలి!

## పలు మండలాల్లో నిలిచి పోయిన జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి!!

## జీతం ఎరగని సేవకులు జర్నలిస్టులు, వారికి అండగా బీఎస్పీ పోరాటం!

## బీఎస్పీ నియోజక వర్గ ఇంచార్జి మునిస్వామి!!

కొల్లాపూర్ మార్చి 7 : (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించి,అక్రిడేషన్ కార్డు లను జారీ చేయాలని బీఎస్పీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి మునిస్వామి అన్నారు. శనివారం చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొల్లాపూర్ నియోజక వర్గంలో గత కొన్ని ఏళ్ల నుంచి చిన్నంబావి,కొల్లాపూర్ కొల్లాపూర్ తాలూకా లోని అన్ని మండలంలో జర్నలిస్ట్ లకు కేటాయించిన స్థలాలు,ఇండ్ల నిర్మాణం లో ఉన్న ఇండ్లను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు శ్రద్ధ కనబరిచి జీతం ఎరగని సేవకులు అయినా జర్నలిస్టులకు న్యాయం చేయాలని వారు డిమాండ్



చేశారు. అలాగే చిన్నంబావి లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు చేసి జర్నలిస్ట్ కాలనీ పేరుతో గతంలో ఇండ్ల నిర్మాణం చేసి స్వతహాగా లక్షల రూపాయల డబ్బులు పెట్టిన జర్నలిస్ట్ లకు న్యాయం చేయాలని, అట్టి నిర్మాణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ప్రతి మండల జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని అలాగే వారికి అక్రిడేషన్ కార్డు సైతం త్వరగా జారీ చేయాలని డిమాండ్ చేశారు.అక్రిడేషన్ కార్డు జారీలో విడుదల చేసిన 252 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, జర్నలిస్టులకు న్యాయం జరగకపోతే బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్నిఅందిపుచ్చుకోవాలి

## నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్



తొర్రూర్ మార్చ్ 07(విజన్ ఆంధ్ర)మారుతున్న కాలానికిఅనుగుణంగా రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయాన్ని లాభ సాటిగామార్చుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్హహారెడ్డి అన్నారు.చీకటాయపాలెం గ్రామంలో ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రైతు శిక్షణ కేంద్రంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా వాడకాన్నీ తక్కువ చేసి, భూమి సారాన్ని కాపాడుకోవాలని, అధిక పెస్టిసైడ్స్ వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మల్లాలని తద్వారా సారవంతమైన భూమిని వచ్చే తరాలకు అందించిన వారమవుతామనిఅన్నారు.తెలంగాణప్రజాప్రభుత్వంవ్యవసాయపనిముట్లను యంత్రాలను, డ్రోన్లను రైతులకు 50 శాతం సబ్సిడీతో అందిస్తుందని రైతులు ఇలాంటి అవకాశాన్ని ఉపయోగించుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలనికోరారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి రామ నరసయ్య, ఏ ఇ ఓ లు భరత చంద్ర వినయ్ కుమార్ హరిప్రియ మానస, రైతులు పాల్గొన్నారు

# పాలకుర్తి నియోజకవర్గం లో రైతుల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించండి

## మంత్రి తుమ్మల కు నివేదిక ఇచ్చినఎమ్మెల్యేయశస్వినీరెడ్డి

తొర్రూరు మార్చ్ ,07(విజన్ ఆంధ్ర)హైదరాబాద్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను వారి కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కలిసి పాలకుర్తి నియోజకవర్గంలోని పలు వ్యవసాయ సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో ఉన్న వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కోరారు.రైతులు తమ పంటలను విక్రయించేందుకు సరైన వసతులు కల్పించేందుకు మార్కెట్ యార్డులలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందనివారువివరించారు.ముఖ్యంగా రైతులకు తగిన నిల్వ గోదాములు, తాగునీటి సదుపాయం, షెడ్లు, రహదారులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు నిధులు అవసరమని కేటాయించాలని మంత్రి నీ కోరారు.ఎమ్మెల్యే వినతిపై మంత్రి తుమ్మలనాగేశ్వరరావు సానుకూలంగా



స్పందించి, పాలకుర్తి నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను తక్షణమే ఆదేశించారు. రైతులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ యార్డుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనిమంత్రిఎమ్మెల్యేకుతెలిపారు..పాలకుర్తి నియోజకవర్గ రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువెళ్తూ రైతులకుఅవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంలు

నారాయణపేట మార్చి 7( విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాములోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదాం తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ వెల్లడించారు. అందులో భాగంగానే శనివారం గోదాంలోని ఈవీఎంలను చెక్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా గోదాం వద్ద ఉన్న సిబ్బంది హాజరు తీరు పై ఆయన ఆరా తీశారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డిఓ రామచంద్రనాయక్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు జయసుధ, రాణి దేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 07,(విజన్ ఆంధ్ర)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 17, 31, 32, 33 వార్డులలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. 17వ వార్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం రాంనగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

## జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా




కడప, మార్చి 7 (విజన్ ఆంధ్ర) పదవ తరగతి పరీక్షలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేలా బోర్డు నిబంధనల మేరకు అన్ని రకాల చర్యలను పక్కాగా చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా పరిక్షల నిర్వాహక అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సభా భవన్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సంబంధిత నిర్వహక అధికారులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి జేసీ డా. నిధి మీనా తో పాటు పాఠశాల విద్య ఆర్జెడీ శామ్యూల్, ఎగ్జామినేషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 28,158 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకుహాజరవుతున్నారన్నారు. ఈ పబ్లిక్ పరీక్షలు మార్చి 16 తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జిల్లాలోని 169 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఈ పబ్లిక్ పరీక్షలను సర్వీస్ కమిషన్ పరీక్షల తరహాలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లాలో గుర్తించిన 9 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలపైకి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల పర్యవేక్షణ ఆషామాషీగా జరిగితే పబ్లిక్ పరిక్షల నిర్వహణకే అర్థం ఉండదన్నారు. అదేవిధంగా ఆ పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, టాయిలెట్స్, త్రాగునీరు, ఫ్యాన్లు, లైట్లు వెంటిలేషన్ అన్నీ సక్రమంగా ఉండేలా జిల్లా యంత్రాంగం 18 శాఖల సమన్వయ సహకారంతో ఏర్పాట్లను సంసిద్ధం చేయడం జరుగుతోందన్నారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖ, మెడికల్, విద్యుత్, పోస్టల్ శాఖలు వారికి సబందించిన విధులను బాధ్యతగా నిర్వర్తించి పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా జిల్లా యంత్రాంగం అన్ని జాగ్రత్తలు చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్య నిర్వాహకులు తీసుకోవలసిన జాగ్రత్తలు విధులు తదితరాంశాలపై మాస్టర్ ట్రైనర్ రెహమాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి శంశుద్దిన్, డిప్యూటీ డీఈవోలు రాజశేఖర్ రెడ్డి, మీనాక్షి, ఓపెన్ స్కూల్స్ జిల్లా కో ఆర్డినేటర్ సాంబశివ రెడ్డి, డిసిఈబి చైర్మన్ చంద్రశేఖర్, సూపరింటెండెంట్లు, డిపార్టమెంటల్ అధికారులు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంగా చదవి ఉన్నతంగా స్థిరపడాలి


## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఇంద్రవెల్లి,మార్చి 07,(విజన్ ఆంధ్ర) విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్‌గ్రేడెడ్ రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఉట్నూర్–బి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగిస్తూ.. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడమే ఈ స్పెషలిస్ట్ హెల్త్ క్యాంప్‌ల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యుల దృష్టికి తీసుకెళ్లి సరైన చికిత్స పొందాలని వివరించారు. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి పదవతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. పరీక్షల సమయంలో మొబైల్ ఫోన్ లకు విద్యార్థులు దూరంగా ఉండాలని, కష్టపడి కాకుండా ఇష్టంతో చదవి ఉన్నత స్థాయిలో స్థిరపడ్డాలన్నారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి రిజిస్టర్లలో వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, అదనపు వైద్యారోగ్య అధికారి మనోహర్, కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్పెషలిస్ట్ వైద్యుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

## అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి



ములుగు మార్చి 07;విజన్ ఆంధ్ర ప్రతినిధి. నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీనీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో శనివారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేశామని, పలు అభివృద్ధి పనులకు ఇప్పటికే 15 కోట్ల రూపాయలతో టెండర్లు జరిగాయని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగకల్యాణి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, 5వ వార్డు కౌన్సిలర్ గుగ్గిళ్ళ దివ్య సుజన్, వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ దినోత్సవం సందర్భంగా...

### ఆత్మ విశ్వాసం తో ముందుకు సాగిన ధీర వనిత
### కొడుకు అనారోగ్యం నాంది గా వ్యాపారానికి అంకురం
### రూ .500ల తో వ్యాపారం లోకి అడుగు వేసి
### జాతీయా పురస్కారం తో గుర్తింపు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 07, (విజన్ ఆంధ్ర) :తాను పుట్టిన ఊరికి ఏదో చేయాలనే తపన.. అడ్డుగా వచ్చిన కొడుకు అనారోగ్యం ఎటు తేల్చు కోలేక మదన పడుతున్న సమయంలో మొక్కవోని దీక్ష తో...ఆత్మ విశ్వాసం తో వ్యాపారా రంగం లోకి అడుగు పెట్టారు.. ఈగ విజయ లక్ష్మీ... కేవలం 500 రూపాయలతో మొదలు పెట్టిన వ్యాపారం లో ఏంచేలంచెలుగా ఎదిగి జాతీయ స్థాయి లో అవార్డు అందుకున్నారు. ఆదిలాబాద్ పట్టణం లోని ఇంద్రనగర్ కాలానికి చెందిన ఈగ విజయ లక్ష్మీ ప్రస్తుతం... మధుమేహ వ్యాధితో బాధ పడుతున్న వారి కోసం ఏదైనా చేయాలనే ఆలోచన తో చిరు ధాన్యాలతో లడ్డుల తయారీకి శ్రీకారం చుట్టారు. అందుకు భర్త శ్రీనివాస్ సహకారం అందించారు. 14ఏళ్ల క్రితం కొడుకు సిద్ధార్థ్ కుమార్ కు చిరు ధాన్యం తో తయారు చేసిన లడ్డు తో అనారోగ్యం నయం చేసుకునే ఆలోచన తో అశ్వగంధ, రాగులు, మునగ, కొర్రలు, సజ్జల తో లడ్డులు తయారు చేసి తిని పించారు. అదే స్ఫూర్తి తో భర్త సహకారం చే కేవలం 500 రూపాయల తో ఈ వ్యాపారం లోకి అడుగు పెట్టారు. ఆత్మ విశ్వాసం, నమ్మకం తో మెదలు పెట్టిన ఈ వ్యాపారం లో కి సుమారు 50నుంచి 80మందికి ఉపాధి కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. మైదా, పంచదార లేకుండా బెల్లం, డ్రై ఫ్రూట్స్ తో తయారు చేసిన లడ్డులు, బిస్కట్స్ ల ను పార్క్ ల వద్ద, వీధి వీధి స్టాల్స్ పెట్టి అమ్మడం చేశారు. నిస్సహాయ మహిళలకు అండగా నిలిచి వారికి మనోధైర్యం ఇచ్చి ఈ వ్యాపారంలో శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఎదగ దానికి కృషి చేస్తున్నారు. ప్రస్తుతం 80మంది మహిళలకు ఉపాధిని కల్పిస్తున్నారు. ఈ వ్యాపారానికి రుణ సదుపాయం ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రాకున్న స్వశక్తితో ముందుకు వెళ్లారు. జిల్లా యంత్రంగం ద్వారా ఎటువంటి ప్రోత్సహమ్ లభించకున్న హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర కార్పొరేటివ్ బ్యాంక్ రుణ సదుపాయం వల్ల ఈ వ్యాపారాన్ని నడుపు తున్నారు. గతేడాది జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశ్రమ కేంద్రాన్ని సందర్శించి ప్రారంభించారు.. ఈ క్రమం లోనే చిరు ధాన్యాలతో కూడిన ఆహార ఉత్పత్తులను తయారు చేస్తూ వ్యాపారం చేస్తూ ఎదుగు తున్న ఆమెను గుర్తించిన కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారల మంత్రిత్వ శాఖ ఢిల్లీ లో జాతీయ అవార్డు తో సత్కారించింది. ప్రభుత్వం సహకారం అందిస్తే ఈ కుటిర పరిశ్రమను మరింత అభివృద్ధి చేసి నిస్సహాయ మహిళలకు అండగా నిలుస్తానని ఆమె అన్నారు...

# హౌసింగ్ పిడి ని వెంటనే సస్పెండ్ చేయాలి

### సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్



కడప, మార్చి 7( విజన్ ఆంధ్ర) కడప కార్పొరేషన్ పరిధిలోని చింతకొమ్మదిన్నె మండలం చెర్లోపల్లి లేఔట్ లో ఉన్న రహదారి సమస్యను పరిష్కారం చేయాలని అనేకసార్లు విజ్ఞప్తి చేసినా స్పందించని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. శనివారం నాడు కడప నగరంలోని మృత్యుంజయ కుంటలో ఉన్న సిపిఎం పార్టీ ఆఫీసులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 17,18 సంవత్సరాల క్రితం కడప నగరంలో ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వడం కోసం చెర్లోపల్లి లేఔట్ లో స్థలం గుర్తించి ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు చెర్లోపల్లి లేఅవుట్ పరిధిలో తూర్పు వైపున ఉన్న దాదాపు 600 కుటుంబాలకు ప్రధాన రహదారి లేకపోవడం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి సమస్యను పరిష్కరించాలని గత ఏడాది కాలంగా వివిధ రూపాల్లో అధికారులకు విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు స్పందన కనపడటం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడప జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని చేస్తున్న ప్రకటనలో వాస్తవికత కనబడడం లేదన్నారు. మహానాడు సందర్భంగా చెర్లోపల్లి రహదారి సమస్య పరిష్కారం అవుతుందని ఆ ప్రాంత ప్రజలు భావించారని, మహానాడు ముగిసి 10 నెలలు పూర్తి అయినా నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీని కారణంగా స్థానికంగా నివాసం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్న ప్రజలు దారి లేకపోవడం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా తీవ్ర ప్రమాదం జరిగినప్పుడు, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు అవసరమైన రవాణా సౌకర్యాలు అందుబాటులో లేకపోవడానికి ప్రధాన కారణం రహదారి సమస్యనేనని ఆయన తెలిపారు. సమస్య ఇంత తీవ్రంగా ఉన్నా జిల్లా రెవెన్యూ అధికారులు, హౌసింగ్ పీడీ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి జోక్యం చేసుకోమని అనేకసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు ఈ సమస్య పరిష్కారం కాకపోవడానికి హౌసింగ్ పీడీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు అందుకోసం జిల్లా కలెక్టర్ తక్షణమే హౌసింగ్ పీడీని సస్పెండ్ చేసి రహదారి సమస్యను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చెర్లోపల్లి లేఅవుట్ రహదారి సమస్య పరిష్కారం అయ్యేవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ పోరాటంలో చర్లపల్లి లేఔట్ పరిధిలో ఉన్న ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు నారాయణరెడ్డి, రఘు పాల్గొన్నారు.

# సర్పంచ్ లు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి పిలుపు

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 07, (విజన్ ఆంధ్ర )గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలనీ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా సర్పంచ్ లకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక డీపీఆర్సి సమావేశ మందిరంలో నిర్వహించిన బోథ్, సోనాల, భీంపూర్, మావల మండలాల సర్పంచుల నాలుగో విడత శిక్షణా ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రజల ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎదురయ్యే త్రాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సర్పంచులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డివిజనల్ పంచాయతీ అధికారి ఫణీందర్ రావు, బోథ్ ఎంపీడీఓ రమేష్, మాస్టర్ ట్రైనర్లు మహేష్, నాలుగు మండలాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో... జైనథ్ లో రైతు పోరుబాట ప్రారంభం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ నియోజకవర్గంలోని జైనాద్ మండల కేంద్రంలో "రైతు పోరుబాట" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.... రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నామని, రైతుల నుంచి 10 లక్షల దరఖాస్తులను సేకరించే లక్ష్యంతో ఈ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రైతులకు రావలసిన పెండింగ్ రైతు భరోసా పంట పెట్టుబడి సహాయం వెంటనే విడుదల చేయాలని, మిగిలిన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పంట నష్టాల నుంచి రక్షణ కల్పించే ఫసల్ బీమా పంట బీమా పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కొంతమంది నాయకులు దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని, రైతులు అలాంటి ప్రయత్నాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని బీజేపీకి చెందిన అందరూ ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో "రైతు పోరుబాట" కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఈ ఉద్యమాన్ని ఆదిలాబాద్ నుంచి ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి , ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ , బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యలను విధానసభలో బలంగా ప్రస్తావించేందుకు రైతులు అందరూ బీజేపీ పార్టీకి మరియు "రైతు పోరుబాట" ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పిలుపునిచ్చారు. రైతులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం ఈ ఉద్యమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత : డీసీ జకియా సుల్తానా



మల్కాజిగిరి, మార్చి 7, (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానా తెలిపారు. ఇందులో భాగంగా మల్కాజిగిరి జోనల్, సర్కిల్ కార్యాలయ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయంలో ఉన్న పనికిరాని వస్తువులు, విరిగిపోయిన ఫర్నిచర్, ఇతర వ్యర్థాలను తొలగింపు చేపట్టినట్లు చెప్పారు. కార్యాలయ ప్రాంగణం, వివిధ విభాగాలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని అమలు చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈఈ లక్ష్మణ్, సూపరింటెండెంట్ ఆనంద్ కుమార్, నరసిం హారెడ్డి, అజయ్ కుమార్ మున్సిపల్ కమిషనర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య మహిళ కార్మికులకు ఘన సన్మానం

### పారిశుద్ధ్య మహిళ కార్మికుల సేవలు విలువైనవి
### ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్



వేములవాడ ఆర్ సి మార్చి 07 (విజన్ ఆంధ్ర)ఈరోజు ధర్మ టీచర్ యూనియన్ సిరిసిల్ల జిల్లా శాఖ వేములవాడ పట్టణంలో అంబేద్కర్ నగర్ లో ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య మహిళలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ సమాజంలోని మహిళా పారిశుద్ధ్య కార్మికులు మన సమాజానికి గొప్ప సేవలు చేస్తున్నారు. సమాజంలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుకు గురైన ఆ మహిళ సేవలు సమాజంలో కనబడవు. పట్టణాల్లో చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత, కాలువల పరిశుభ్రత, ఆసుపత్రులు లేదా కార్యాలయాల శుభ్రపరిచే పనులలో దళిత బహుజన మహిళలే పనిచేస్తున్నారు. ఈ దేశంలో మహిళల హక్కులు సాధికారత కోసం పూలే అంబేద్కర్ పోరాడారు. భారత రాజ్యాంగం ప్రతి మహిళకు గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ధైర్యాన్ని ఇచ్చింది. అయినప్పటికీ మహిళలు ఇంకా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఆత్మగౌరవంతో జీవించాలని కోరారు. ధర్మ టీచర్ యూనియన్ కో కన్వీనర్ మల్యాల రామస్వామి గారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి సమాజం కోసం సేవ చేస్తున్నారు. వారిని ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. వారి యొక్క సేవలను ప్రభుత్వం గుర్తించి వారు ఆత్మగౌరవంగా బ్రతకాలంటే వారిని రెగ్యులరైజ్ చేయాలని, వారికి నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేస్తూ ఎప్పటికప్పుడు తగిన మెడిసిన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంపతి రమేష్ , మల్యాల రామస్వామి, అక్కెనపల్లి కమలాకర్, బాలే రంజిత్ కుమార్, జింక శ్రీధర్, దికొండ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# భూ సర్వేకు మోడల్ గ్రామాలుగా నవలయపల్లి, అంతారం




చేవెళ్ల,మార్చి 07 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వం చేపట్టిన భూ భారతి భూ సర్వే కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండల పరిధిలోని నవలయపల్లి, అంతారం గ్రామాలను మోడల్ గ్రామాలుగా ఎంపిక చేసినట్లు తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. శనివారం నవలయపల్లి గ్రామంలో తహసీల్దార్ కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి భూ సర్వే కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. భూ సర్వే విధానం, గ్రామాల్లోని భూముల సరిహద్దులు, యాజమాన్య వివరాలు, భూ రికార్డులను ఆధునిక, సాంకేతిక పద్ధతులతో ఖచ్చితంగా సర్వే చేసి డిజిటల్ రూపంలో నమోదు చేయనున్నట్లు తెలిపారు. భూ సర్వే ప్రక్రియ ద్వారా భూములపై ఉన్న వివాదాలు తొలగి రైతులకు స్పష్టమైన హక్కులు లభిస్తాయన్నారు. అలాగే భూ రికార్డులు డిజిటల్ రూపంలో ఉండటంతో భవిష్యత్తులో భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్, రికార్డుల ధృవీకరణ వంటి ప్రక్రియలు సులభతరం అవుతాయని వివరించారు. గ్రామ ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి అవసరమైన వివరాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జుట్టు రామస్వామి, ఆర్ఐ చంద్రమోహన్, ఉప సర్పంచ్ వెంకటేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యుడు అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చీర్ల చారిటిబుల్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు



తిరుపతిసమాజంలోని పేద ప్రజలకు, చేయుత అవసరమైన వారికి చీర్ల చారిటిబుల్ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించే ముఖ్య ఉద్దేశంతో తన పుట్టినరోజు సందర్భంగా ఈ ఫౌండేషన్ ను ప్రారంభిస్తున్నట్లు టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ తెలిపారు. ఉద్యోగుల సమస్యల పై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ సి.పి.ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు గ్రహీత, సినీ నటుడు చీర్ల కిరణ్ జన్మదిన వేడుకలు ఉద్యోగులు, మిత్రులు శ్రేయోభిలాషుల నడుమ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీర్ల కిరణ్ మాట్లాడుతూ ఈ పుట్టినరోజు నాడు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లి ఆలయంలో చీర్ల చారిటబుల్ ఫౌండేషన్ ను పూజ కార్యక్రమాలతో ప్రారంభించడం జరిగిందని, ఈ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా ఈ రోజు 10 వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని, పేద ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అలాగే బిక్షాటన చేసే వారికి ఉచితంగా చెప్పులు ఇవ్వడం జరిగిందని, ఇక మీదట చీర్ల చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు, ఉద్యోగులకు, పేదలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. చీర్ల కిరణ్ జన్మదిన సందర్భంగా వందలాది మంది ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఘనంగా “డైవర్సిటీ, కన్జర్వేషన్ అండ్ బయోటెక్నాలజీ అఫ్ లోయర్ ప్లాంట్స్“ పుస్తకాల ఆవిష్కరణ






హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : ప్రఖ్యాత ప్రొఫెసర్స్ ఎస్. ఎం. రెడ్డి, ప్రవీణ్ గెహ్లాట్, ఎం.ఎం.వి. బేగ్, జోగిందర్ సింగ్ రచించిన “డైవర్సిటీ, కన్జర్వేషన్ అండ్ బయోటెక్నాలజీ అఫ్ లోయర్ ప్లాంట్స్“ 1 నుండి 5 వరకు వాల్యూమ్స్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారంనాడురవీంద్రభారతి మినీ ఫంక్షన్ హాల్ వేదిక, హైదరాబాద్ లో నిర్వహించిన “లోయర్ ప్లాంట్స్ యొక్క వైవిధ్యం, పరిరక్షణ, బయోటెక్నాలజీ“ పైన రచించిన ఈ పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎస్. ఎం. రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఎస్.ఆర్. నిరంజనవైస్ చైర్మన్, స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్, కర్ణాటక ప్రభుత్వం, బెంగళూరు, మాజీ వైస్ ఛాన్సలర్, గుల్బర్గా విశ్వవిద్యాలయం హాజరై“డైవర్సిటీ, కన్జర్వేషన్ అండ్ బయోటెక్నలజీ లోయర్ వాల్యూమ్ -1, డైవర్సిటీ కన్జర్వేషన్ అండ్ బయోటెక్నాలజీ లోయర్ వాల్యూమ్ -2, డైవర్సిటీ కన్జర్వేషన్ అండ్ బయోటెక్నాలజీ లోయర్ వాల్యూమ్ -3, డైవర్సిటీ కన్జర్వేషన్ అండ్ బయోటెక్నాలజీ లోయర్ వాల్యూమ్ -4, డైవర్సిటీ కన్జర్వేషన్ అండ్ బయోటెక్నాలజీ లోయర్ వాల్యూమ్ -5 “ పుస్తకాల వాల్యూమ్లను ఆవిష్కరించి సీనియర్ ప్రొఫెసర్ సి.మనోహరా చారికి పుస్తక వాల్యూమ్ల మొదటి ప్రతులను అందజేశారు. రచయితలు ప్రొఫెసర్స్ ఎస్. ఎం. రెడ్డి, ప్రవీణ్ గెహ్లాట్, ఎం.ఎం.వి. బేగ్, జోగిందర్ సింగ్ లను అభినందించారు. ఈ 5 వాల్యూమ్ల పుస్తకాల పరిచయం ప్రొఫెసర్ ప్రవీణ్ గెహ్లాట్, జె.ఎన్. వ్యాస్ యూనివర్సిటీ, జోథ్పూర్ చేశారు. ఎంతోమంది ప్రొఫెసర్లు, విద్యావేత్తల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ జి. భాగ్య నారాయణ, డా. మధుసూధన్, శ్రీ శ్రీ జి. రామ్ రెడ్డి, శ్రీ అశోక్ కుమార్, డాక్టర్ టి. అరవింద, డా. రాధా కృష్ణ, మద్రాసు విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎల్ కె. కున్వర్ లను ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఎస్.ఆర్. నిరంజన సత్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, పాత స్టూడెంట్స్, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు. అతిథులను, పుస్తక రచయితలను మౌర్య చక్రవర్తుల ఆహ్వానించగా, వందన సమర్పణ డాక్టర్. నాగరాజు చేశారు.

# సైబరాబాద్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి. మార్చి 7: విజన్ ఆంధ్ర ప్రతినిధి ( శ్రీరంగం విజయకుమార్)అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జీహెచ్ఎంసీ కమిషనర్ సృజన హాజరుకాగా, అతిథులుగా 'సేవ్' ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు విజయ్ రామ్, ప్రముఖ పోషకాహార నిపుణులు, మనస్తత్వవేత్త డాక్టర్ నిదా ఫాతిమా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, వివిధ విభాగాల డీసీపీలు, పోలీస్ అధికారులు, మినిస్టీరియల్ స్టాఫ్, జీహెచ్ఎంసీ అధికారులు, రైతులు మరియు వివిధ రంగాలకు చెందిన మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. 'గివ్ టూ గైన్' థీమ్ తో ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. మహిళా శక్తిని గౌరవించడం, సమాజంలో వారి పాత్రను గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. సమాజంలో సానుకూల మార్పులకు మహిళా సాధికారత ఎంతో కీలకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. లక్ష్యసాధనకు క్రమశిక్షణే మార్గం.. సీఎంసీ కమీషనర్ సృజన ఏ రంగంలోనైనా రాణించాలంటే క్రమశిక్షణ, స్పష్టమైన లక్ష్యం మరియు నిరంతర కృషి అవసరమని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే సమాజానికి సేవ చేయాలనే తపన తనలో ఉండేదని, తన తండ్రి బాలరామయ్య స్ఫూర్తితోనే సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి పొలిటికల్ సైన్స్ లో మాస్టర్స్ పూర్తి చేసిన తాను, క్రమబద్ధమైన ప్రణాళికతో చదివి యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో దేశవ్యాప్తంగా 44వ ర్యాంక్ సాధించినట్లు వివరించారు. యువత తమపై తాము నమ్మకం ఉంచి, కష్టపడి చదివితే ఎలాంటి కఠినమైన లక్ష్యనైనా సులభంగా సాధించవచ్చని ఆమె ఈ సందర్భంగా సూచించారు. రసాయన రహిత సాగుతోనే ఆరోగ్యంరసాయనాలపై ఆధారపడిన వ్యవసాయం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని 'సేవ్' ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు విజయ రామ్ తెలిపారు పాతకాలపు సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారానే భూమిని కాపాడుకుంటూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందవచ్చని సూచించారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ రూపొందించిన సహజ సిద్ధమైన విధానాలను పాటిస్తే.. రైతులు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ముఖ్యంగా కులాకర్ వంటి సంప్రదాయ బియ్యం రకాల్లో అధిక పోషక విలువలు ఉంటాయని, ఇవి శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ప్రజలందరూ రసాయన రహిత ఆహారాన్ని తీసుకోవాలని, రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, సహజ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులకు,



ప్రజలకు హైదరాబాద్‌లో ఏడాది పొడవునా ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. మహిళల ఆరోగ్యం, భద్రత, విద్య , ఆర్థిక స్వాలంబన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. శారీరక, మానసిక సమతుల్యతతో సంపూర్ణ ఆరోగ్యం: డాక్టర్ నిదా ఫాతిమాప్రముఖ పోషకాహార నిపుణులు, మనస్తత్వవేత్త డాక్టర్ నిదా ఫాతిమా మాట్లాడుతూ, ఆరోగ్యం అంటే కేవలం మనం తీసుకునే పోషకాహారం మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. మనం తీసుకునే ఆహారం కేవలం శారీరక శక్తికే కాకుండా, మన ఆలోచనలను మరియు ఒత్తిడిని నియంత్రించే మెదడు పనితీరును కూడా ప్రభావితం చేస్తుందని ఆమె వివరించారు. పోషక విలువలున్న ఆహారమే మానసిక ప్రశాంతతకు పునాది అని, ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని అధిగమించడానికి పోషణ, మనస్తత్వ శాస్త్రం రెండూ సమన్వయంతో ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఫుడ్స్ అండ్ న్యూట్రిషన్‌లో పరిశోధనలు చేసిన డాక్టర్ నిదా, సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ఆహారపు అలవాట్లపై అవగాహన పెంచుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను ఎలా అడ్డుకోవచ్చో వివరించారు. ప్రస్తుతం తాను నిర్వహిస్తున్న 'చీఫ్‌స న్యూట్రిషన్ అండ్ బియాండ్' సంస్థ ద్వారా ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎలా అలవర్చుకోవాలో మార్గనిర్దేశం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. చైల్డ్ అండ్ అడోలెసెంట్ సైకియాట్రిస్ట్ కన్సల్టెంట్ హరిణి మాట్లాడుతూ.. పిల్లలు కౌమారదశలో ఉన్నవారి మానసిక ఆరోగ్యం, వారి వికాసం కోసం తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. కార్యక్రమం ముగింపులో, విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరుస్తున్న మహిళా అధికారులను, సిబ్బందిని మరియు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న మియాపూర్, పటాన్‌చెరు, నిజాంపేట్, మరియు మాదాపూర్ ప్రాంతాల మహిళా పారిశుధ్య కార్మికులను వేదికపై ప్రత్యేకంగా సన్మానించి, వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ వేడుకలో



భాగంగా పలువురు నిపుణులు, కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఆసక్తికరంగా మార్చారు. ఏఎస్ఐ కె. వనజ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమం అందరినీ అలరించింది. అలాగే, శ్రీలత, శ్రీకృష్ణల గీతాలాపన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళా సాధికారతకు ప్రతిబింబం ఎక్స్ పోసైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎక్స్ పో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ప్రదర్శనలో మహిళలకు సంబంధించిన రకరకాల దుస్తులు, చేనేత వస్త్రాలు, అలంకరణ వస్తువులు మరియు పోషక విలువలున్న ఆహార పదార్థాల స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీసుల ఆరోగ్య సంరక్షణ కోసం తృణ ధాన్యాలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కోసం పలు రకాల గృహోపకరణాలను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన పట్ల పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు మరియు సందర్శకులు విశేష ఆసక్తి కనబర్చారు. స్టాల్స్ బాగున్నాయి: నాగరాజు, ఏఆర్ పీసీఈరోజు ఏర్పాటు చేసిన స్టాల్స్ బాగున్నాయి. అన్ని రకాల వస్తువులు ఒకే వద్ద దొరుకుతున్నాయి. ముఖ్యంగా ఆర్గానిక్ ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు నాకు నచ్చాయి:ౌందర్య, ఆర్ఎస్ఐఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు సైబరాబాద్ సీపీ ఆఫీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన ఉత్పత్తులు, జ్యువెలరీ బాగున్నాయి. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్. శ్రీనివాస్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, ట్రాఫిక్-× డీసీపీ రంజన్ రతన్ కుమార్, ట్రాఫిక్-×× డీసీపీ ఎస్. శేషాద్రిని రెడ్డి నేను, ఏడీసీపీలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడు“వినయ్ కుమార్“ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : పవిత్ర రంజాన్ మాసం సంధర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఓబీసీ తెలంగాణ వర్కింగ్ చైర్మన్, తూము. వినయ్ కుమార్ నేతృత్వంలో శుక్రవారం రాత్రి ముస్లిం సోదరులకు మూసాపేట్ లో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, మన దేశంలో పండుగలు మతసామరస్యానికి, గంగా జమున ప్రతీకలుగా నిలుస్తున్నాయన్నారు. మతసామరస్యాన్ని కాపాడుతూ ముందుకు సాగాలని ప్రధాన ఉద్దేశంతో తూము. వినయ్ కుమార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఘనంగా నిర్వహించిన ఈ ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించినందుకు ప్రశంసించి, అభినందించారు. ఈ ఇస్తారు విందుకు ప్రత్యేక అతిథులుగా నాయకులు నేషనల్ చైర్మన్ సంతోష్




రుద్ర, శేరి సతీష్ రెడ్డి తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సునీల్ , నయీమ్, వాసు, బాలరాజు , శృంజిత్ , రమాదేవి, సుజాత, వాణి, స్వరూప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేఎస్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొని, తూము. వినయ్ కుమార్ కి తమ సుభాశీస్సులను అందజేశారు.

# రిమ్స్ లో మహిళా దినోత్సవం




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 07, (విజన్ ఆంధ్ర) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రిమ్స్ ఆదిలాబాద్ ఆధ్వర్యములో మహిళా దినోత్సవాన్ని నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పి పీ .మౌనిక (అడ్మిన్) ఆదిలాబాద్ రావడము జరిగినది. ప్రస్తుత సమాజములో మహిళలు అన్నిరంగాలలో ముందుండాలని మరియు ప్రతి మహిళా ధైర్యముగ ఉండాలని ఎటువంటి పరిస్థితి వచ్చినను సమర్తవంతముగా ఎదురుకోవాలని వివరించడము జరిగినది. ఈ కార్యక్రమానికి డా జైసింగ్ రాథోడ్ , డైరెక్టర్ రిమ్స్ ఆదిలాబాద్, డా. సరోజ వైస్ ప్రిన్సిపాల్ , డా.విద్య విల్సన్, వైస్ ప్రిన్సిపాల్, డా దీపక్ పుష్కేర్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ మరియు రిమ్స్ వైద్యులు ఇతర సిబ్బంది పాల్గొనడము జరిగినది.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు జాగ్రత్తలు తప్పనిసరి

**డబ్బు పై అత్యాశ, ఉద్యోగం పై ఆసక్తితో, తక్కువ సమయంలో లోను వస్తుందని ఆశలు చూపి సైబర్ నేరగాళ్ల మోసాలు.**

**ఆర్థిక నేరం, సోషల్ మీడియా నేరం, యూపీఐ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, డిజిటల్ అరెస్ట్, ఏఐ మార్ఫింగ్, ఎలాంటి సైబర్ నేరాలకైన 1930 కి సంప్రదించాలి.**

**కొత్తగా కరెంట్ అకౌంట్ తో మోసాలు వెలుగులోకి, నిందితుల అరెస్ట్.**

**ఈవారం జిల్లాలో 8 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 07 , (విజన్ ఆంధ్ర) దేశవ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త రీతులలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో, జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసులు దానికి తగ్గట్టుగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా అఖిల్ మహాజన్‌లి తెలియజేశారు. ఈవారం జిల్లా సైబర్ కార్యాలయానికి 8 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ప్రజలు 1930 కి సంప్రదించాలి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలి. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే బాధితులు గ్రహించి, ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న డబ్బు బ్యాంకులలో ఆపి ఉంచే విధంగా చర్యలు జరుగుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన బాధితులకు పూర్తి న్యాయం జరిగే ఆస్కారం ఎక్కువ శాతం ఉన్నందున, మోసపోయినామని గ్రహించిన వెంటనే ఫిర్యాదులను త్వరగా నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఏఐ ఆధారిత వీడియో కాల్స్ తో, కరెంట్ అకౌంట్ తీసి ఇవ్వాలని ప్రతినెల కొంత డబ్బులు చెల్లిస్తామని ప్రజలను మోసం చేసి వారిని కేసుల బారిన పడేలా చేస్తూ ఉండడం, లాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలలో ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్నవాళ్లకు సైబర్ నేరగాళ్లు లోన్ ఆశతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను అందజేస్తామని మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం డబ్బు చెల్లించాలి అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ నందు ఫేక్ కస్టమర్ కేర్ నెంబర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. వీటన్నింటి పట్ల అప్రమత్తతో ఉండడం శ్రేయస్కరమని ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా నందు నమోదైన పలు సైబర్ నేరాల వివరాలు సైబర్ నేరాల పద్ధతులు.గతంలో ఒక పాత రెండు రూపాయల నోటుకు 32 లక్షలు ఇస్తామని తలమడుగు చెందిన ఫేస్బుక్ నందు చూసిన ప్రకటనతో సైబర్ నేరగాళ్ల చేతిలో దాదాపు 39000 వేల రూపాయలను మోసపోవడం జరిగింది. బజాజ్ ఫైనాన్స్ నుండి ఐదు లక్షల లోన్ మంజూరు అయింది, దానికి మీరు మొదట 5,500 ప్రాసెసింగ్ ఫీస్, అంటూ విడతల వారీగా బాధితుని వద్ద నుండి రూ 44,000 మోసం చేయడం జరిగింది.9 సోషల్ మీడియా ఇన్స్టాగ్రామ్ నందు బట్టలు కొనుగోలు చేసిన యువతికి మోసమని గ్రహించిన తర్వాత, కస్టమర్ కాల్ కి ఫిర్యాదు చేయగా తన వివరాలను తీసుకుని మోసపూరితంగా తన అకౌంట్లో నుండి 13000 రూపాయలను తిరస్కరించడం జరిగింది. క్రెడిట్ కార్డు లిమిట్ ఇంక్రీజ్ చేస్తానని ఒక ఏపీకే అప్లికేషన్ ఫైల్ ద్వారా వాట్సాప్ లో ఇన్స్టాల్ చేసుకున్నందుకు గాను తన క్రెడిట్ కార్డ్ నుండి దాదాపు రూ 90 వేలను తస్కరించడం జరిగింది. ఉట్నూర్ కి చెందిన యువకుడు బెట్టింగ్ యాప్స్ ద్వారా 5000 రూపాయలను డిపాజిట్ చేయగా తిరిగి రాకపోవడంతో సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ కు సంప్రదించడం జరిగింది. బెట్టింగ్ యాప్స్ లో డబ్బులు వేయవచ్చు కానీ తీయరాదు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి అన్నారు.

# సురక్షితమైన ఆదిలాబాద్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**పట్టణం పూర్తిగా సీసీటీవీ నిఘా లో ఉండేలా ఏర్పాటు కృషి.**

**నేరాలు లేని ఆదిలాబాద్ ఏర్పాటు కృషి దొంగతనాలు, నేరాలు, ఘోరాలు, అఘాయిత్యాలు జరగకుండా మరియు జరిగిన వాటిని కనుగొనేందుకు సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకం.**

**సమిష్టి కృషితో అభివృద్ధి, రక్షిత, భద్రత కలిగిన ఆదిలాబాద్ సాధ్యం.**

**ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులచే సమావేశం.**

**పాల్గొన్న 27 వ్యాపార సముదాయాల సంఘాలు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణాన్ని మరింత సురక్షితంగా, నేరాల రహితంగా మార్చేందుకు సిసిటీవీ కెమెరాల ఏర్పాటు అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులచే పోలీసు ఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి పట్టణంలోని వివిధ వ్యాపార సముదాయాలకు చెందిన 27 సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సురక్షితమైన ఆదిలాబాద్ నిర్మాణంలో వ్యాపార వర్గాలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వ్యాపార సంస్థ, దుకాణం, మార్కెట్ ప్రాంతాల్లో



సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను ముందుగానే నిరోధించడమే కాకుండా, ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఆదిలాబాద్ పట్టణాన్ని పూర్తిగా సిసిటీవీ నిఘా పరిధిలోకి తీసుకురావడం లక్ష్యం అని తెలిపారు. ఇందుకు పోలీసు శాఖతో తాము స్వచ్ఛందంగా, ఇష్ట ప్రకారం వ్యాపార సంస్థలు, ప్రజలు అందరూ కలసికట్టుగా పనిచేయాలని కోరారు. దొంగతనాలు, నేరాలు, ఘోరాలు, అఘాయిత్యాలు వంటి సంఘటనలను అరికట్టడంలో సిసిటీవీ కెమెరాల పాత్ర అత్యంత ముఖ్యమని తెలిపారు. నగరంలోని ముఖ్య కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, వాణిజ్య సముదాయాలు, వీధులు, కాలనీలలో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల పట్టణం మొత్తం నిరంతర నిఘాలో ఉండి ప్రజలకు భద్రత పెరుగుతుందని వివరించారు. అదేవిధంగా వ్యాపార సంస్థల సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ తమ ప్రాంతాల్లో సిసిటీవీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని, వాటిని పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయడానికి సహకరించాలని సూచించారు. సమిష్టి కృషి, పరస్పర సహకారంతో అభివృద్ధి చెందిన, రక్షితమైన, భద్రత కలిగిన ఆదిలాబాద్ పట్టణాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కర్రె స్వామి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దినేష్ మటోలియా, ప్రతినిధులు, పట్టణంలోని వివిధ వ్యాపార సంఘాల నాయకులు, రిజర్వాయిన్స్ ఇన్స్పెక్టర్లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జజ్జరవెల్లిలో క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి మార్చి 07 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ వడుగూరి శాంత ▪ బాపు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా , రెబ్బెన, నాయకన్‌పేట, భీమిని సర్పంచులు రవి , పద్మ ▪

అశోక్ , శ్రీకాంత్ గౌడ్ , జజ్జరవెల్లి ఉపసర్పంచ్ రాజ్ కుమార్ ,మున్సిపల్ కౌన్సిలర్ రాజ్ కుమార్ యాదవ్ , నియోజకవర్గ బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు మహేష్ గౌడ్ , నాయకులు సుదర్శన్, ప్రవీణ్, అశోక్, రాజన్న, శంకర్, రవి రావు, లింగయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చీపురు పట్టి చెత్తను ఊడ్చినా కలెక్టర్?

- -దహెగాం పీహెచ్ సీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరిత
- -అపరిశుభ్ర వాతావరణం చూసి సిబ్బందిపై ఆగ్రహం
- -బాబు బడికి పోలేదా అంటూ విద్యార్థిని పలకరించిన కలెక్టర్
- -హెల్త్ అసిస్టెంట్ అభిలాష కు నోటీసు జారీ చేసిన డి ఎం ఎచ్ ఓ సీతారాం

కాగజ్ నగర్ మార్చ్ 07(విజన్ ఆంధ్ర):కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత చీపురు పట్టారు. దహెగాం మండల పర్యటనలో భాగంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆమె హాస్పిటల్ చుట్టుపక్కల పిచ్చిమొక్కలు, చెత్త, ప్లాస్టిక్ తో నిండిపోయి ఉండడం చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మీరు మారరంటూ స్వయంగా చీపురు చేతపట్టి ఊడ్చారు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.



వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, సరైన కారణం, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధి బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలను సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా, ఇలాంటి భయం లేకుండా పరీక్షలకు హాజరయ్యేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

గురుకులాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాల సంబంధించిన నిర్మాణంలో ఉన్న వి.వో. భవనాన్ని పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సంబంధిత గుత్తేదారు సమన్వయంతో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాత్కాలిక ఒప్పంద పద్ధతిన పని చేస్తూ విధులకు గైర్హాజరు అయిన డాటా ఎంట్రీ ఆపరేటర్ రాబోజి ను విధుల నుండి తొలగించాలని, ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ల్యాబ్ టెక్నీషియన్స్ సందీప్, వినోద్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి సీతారాం హెల్త్ అసిస్టెంట్ అభిలాష కు నోటిస్ జారీ చేశారు. బాబు బడికి పోలేదా అంటూ విద్యార్థిని పలకరించిన కలెక్టర్ మార్గమధ్యంలో ఐనం గ్రామం వద్ద ఓ బాలుడు రోడ్డుపై కనిపించడంతో తన వాహనాన్ని ఆపి అతనిని ఆప్యాయంగా పలకరించారు. "బాబు బడికి వెళ్తున్నావా?" అని కలెక్టర్ ప్రశ్నించగా, ఆ బాలుడు బడికి వెళ్లడం లేదని తెలిపాడు. "ఎందుకు ఈరోజు బడికి వెళ్లలేదు?" అని కలెక్టర్ అడగగా, తన ఒంటిపై దురద సమస్య ఉండటంతోనే పాఠశాలకు వెళ్లలేదని బాలుడు చెప్పాడు. దీనిపై స్పందించిన కలెక్టర్ కె. హరిత విద్యార్థి ఆరోగ్యం గురించి తెలుసుకొని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ చదువుపై దృష్టి పెట్టాలని, విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. కలెక్టర్ చూపిన ఆప్యాయతతో బాలుడు ఆనందం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్చి 8న హెచ్ పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ సంధ్యా కిరణ్ మై



గద్వాల మార్చి 07 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లాలో ఈనెల 8వ తేదీ నుంచి హెచ్ పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నుంచి 14 సంవత్సరాల బాలికలకు ఈ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ను గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు అలంపూర్ క్రాస్ రోడ్ లోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో, అలంపూర్ సి హెచ్ సి లో ప్రారంభిస్తున్నామన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 7103 మంది 14 ఏళ్ల బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని, సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని వీడి పరీక్షలకు సిద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 07, (విజన్ ఆంధ్ర) పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన మైలురాయి అని, విద్యార్థులంతా ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక సరస్వతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'లక్ష్యం' కరదీపికను ఆవిష్కరించడంతో పాటు, 'ఆల్ ఇన్ వన్' స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాది పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి, ట్రిపుల్ ఐటీ సీట్లను కూడా దక్కించుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్, డాక్టర్, ఇంజనీర్ వంటి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి పదవ తరగతి ఫలితాలే పునాది అని, విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. చదువును కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే తోటి స్నేహితులు లేదా ఉపాధ్యాయుల ద్వారా వెంటనే నివృత్తి చేసుకోవాలని, పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి ఉంటే 'టెలీ మానస్' హెల్ప్‌లైన్ నంబర్ ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. పరీక్షల మధ్య గ్యాప్ ఉన్న సమయంలో విద్యార్థులకు అందుబాటులో ఉండి సందేహాలను తీర్చాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అవసరమైతే ఇతర పాఠశాలల సబ్జెక్టు నిపుణులను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, ఇంచార్జి డిఈఓ రాజేశ్వర్, డిసిఈబి సెక్రటరీ గజేందర్, సెక్టోరల్ అధికారులు లక్ష్మణ్, అజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## రైల్వే బ్రిడ్జ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 07 , (విజన్ ఆంధ్ర) రైల్వే బ్రిడ్జ్ నిర్మాణల పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక ఓవర్, అండర్ రైల్వే బ్రిడ్ నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులకు స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్ తో కలిసి ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రిడ్జ్ నిర్మాణంలో ఇప్పటివరకు జరిగిన పనులను వివరాలపై సమీక్షించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. శాఖల మధ్య ఎటువంటి సమన్వయ లోపం లేకుండా పనులు సాగాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఆదిలాబాదు శాసన సభ్యులు మాట్లాడుతూ.. బ్రిడ్జ్ పనులు ఆలస్యం కావడం వల్ల వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని పనుల వేగాన్ని పెంచాలని కోరారు. పనులకు సంబంధించి నిధుల కొరత లేకుండా చూస్తామని వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, ఆర్ అండ్ బి ఈఈ నర్సయ్య, ల్యాండ్ సర్వే ఎడి ప్రభాకర్, మున్సిపల్, రైల్వే, రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ఇంజనీరింగ్ ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సతీమణి సుధా దేవ్ వర్మ



అలంపూర్ మార్చి 07(విజన్ ఆంధ్ర)శనివారం అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠంగా ప్రసిద్ధి చెందిన అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సతీమణి సుధా దేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి, శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయాలలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా దేవాలయ వేద పండితులు సంప్రదాయ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజను కూడా నిర్వహించారు. తదనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని అమ్మవారికి విశిష్ట పూజలు సమర్పించారు. అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆమెకు పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,దేవస్థానం ఈవో దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా క్రీడా పోటీలను ప్రారంభించిన

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 07 , (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మహిళా దినోత్సవ వేడుకలను ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళా ఉద్యోగుల కోసం నిర్వహించిన వివిధ క్రీడా పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా ఉద్యోగాలకు రన్నింగ్ రేస్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ వంటి వివిధ రకాల క్రీడలను పోటీలు నిర్వహించడం జరుగుతుందని, విద్యాశాఖ, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ, వివిధ విభాగాల నుంచి మహిళా ఉద్యోగులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్టేడియం వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించే వేడుకల్లో బహుమతులు అందజేస్తామని వివరించారు. అనంతరం సీఎం కప్ పోటీలలో గెలుపొందిన విజేతలను కలెక్టర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మెడల్స్ తో సత్కరించారు. ఈ పోటీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మహిళా ఉద్యోగులతో కలిసి వివిధ క్రీడల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ రాజు, డి.వై.ఎస్.ఓ. శ్రీనివాస్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వార్డ్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి పుట్టినరోజు సంధర్భంగా పేదలకు ఆహారం పొట్లాలుపంపిణీ



మల్కాజిగిరి, మార్చి 7, (విజన్ ఆంధ్ర): రేణుకా నగర్‌కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి పుట్టినరోజు సంధర్భంగా శనివారం గంగా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద పేదలకు ఆహారం పొట్లాలుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి హజరై ఆమె చేతులు మీదుగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె, భాస్కర్ రెడ్డికి శాలువా, పుష్పగుచ్ఛం తో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, అన్ని దానాలలో కంటే అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం చేసిన భాస్కర్ రెడ్డిని ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గంగా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బాలమల్లయ్య, అనిల్, రమేష్ పటేల్, రాజి రెడ్డి, బండి రావు, ప్రభాకర్ రెడ్డి బిజెపి నాయకులు ఓం ప్రకాష్, సంతోష్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా నిలబెట్టినప్పుడే ఆ కుటుంబం, ఆ రాష్ట్రం, ఆ దేశం ఆర్థికంగా బలపడుతుంది: సీఎం రేవంత్ రెడ్డి






మల్కాజిగిరి, మార్చి 7, (విజన్ ఆంధ్ర): అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకోవడం ద్వారా మన బాధ్యత తీరిపోదని, మన కుటుంబ సభ్యులకు జరిగే అసౌకర్యం గానీ అవమానం గానీ మనం ఏ విధంగా ఆలోచన చేస్తామో, సమాజంలో ప్రతి మహిళల పట్ల కూడా మనం అదే విధంగా ఆలోచన చేసి దానికి అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం కెపిహెచ్ బి లోని జెఎన్టియూ ఆడిటోరియంలో వుమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డిజిపి చారు సిన్హా ఐపిఎస్, పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "స్టాండ్ విత్ హర్" కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి, హైదరాబాదు పోలీస్ కమీషనర్ సజ్జనార్, హయ్యర్, స్కూల్ ఎడ్యూకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరి యోగితారాణా, మహిళ శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ ఎం రమేష్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, సైబరాబాదు మున్సిపల్ కమీషనర్ సృజన, యూనిసెఫ్ ఛీఫ్ ఫీల్డ్ ఆఫీసర్ జలాలీమ్ బిర్హాను టఫెస్సా, ప్రముఖ సిని నటుడు సాయి దుర్గ తేజ్, హాయజయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలనే ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిలో మహిళల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించడం అలవాడాలని అన్నారు. మహిళల పట్ల మనమందరం స్టాండ్ విత్ హర్ అని ఆలోచించి ఒక బాధ్యతగా తీసుకుంటే ఖచ్చితంగా నూటికి నూరు శాతం తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ అందిం చడం కష్టం కాదన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పు రావాలన్నారు. అందుకే మహిళల రక్షణ కోసం తెలంగాణ యువకులు ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా నిలబడి మనం ఎంత విజయం సాధించినా మహిళలను ఆర్థికంగా నిలబెట్టినప్పుడే ఆ కుటుంబము, ఆ రాష్ట్రము, ఆ దేశము ఆర్థికంగా బలపడుతుంది. తెలంగాణ రాష్ట్రం 2034కి 1 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ, 2047కి 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ రీచ్ అవ్వాలి అని అంటే సమాజంలో సగభాగమైన ఆడపిల్లలకు రక్షణ ఉండాలని, రక్షణ ఉన్న ఆడపిల్లలు ఆర్థికంగా ఎదగాలి, ఆర్థికంగా ఎదగాలి అంటే వాళ్ళు చదువు కోవాలి. వంటింటి కుందేళ్ళుగా ఇంటికే పరిమితం కాకుండా వాళ్లలో ఉన్న శక్తి నైపుణ్యాన్ని ఈరోజు వాళ్ళు అభివృద్ధి చేసుకొని తెలంగాణ ఎకానమీలో వాళ్ళని భాగస్వాములను చేయాలన్నదే మా ప్రభుత్వం యొక్క ఆలోచన అన్నారు. ఈరోజు ప్రపంచంలో ఏ అభివృద్ధి చెందిన దేశాన్నైనా చూడండి, ఏ దేశంలో అయితే మహిళలు ఇంట్రప్రెన్యూర్స్‌గా, మహిళా ఎంప్లాయీస్‌గా, మహిళలు సైంటిస్టులుగా లేకపోతే డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లుగా రాణించారో ఆ దేశమే ఆర్థిక పురోగతి సాధించినాయని, తెలంగాణ రాష్ట్రం కూడా ఆర్థిక పురోగతి వైపు వేగంగా ప్రయాణం చేస్తుందన్నారు. మహిళలు ఇంకా రాణించాలి, ధైర్యంగా వాళ్ళు ఉద్యోగ ఉపాధి అవకాశాలను నిర్వహించాలి అని అంటే ఆ మహిళలకు రక్షణ ఉండాలి, ఆ రక్షణ కలిగించే బాధ్యత చట్టాలు చేయడమో పోలీసుల పహారాలు కాయడమో సరిపోదు, మనమందరం కూడా సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మనమందరం కూడా ఆ రక్షణ కల్పించినప్పుడు ఎవరైనా ఏదైనా వాళ్ళకి ఇబ్బంది కలిగించినప్పుడు వారికి అండగా నిలబడి సహాయమందించాలన్నారు. నాకెందుకులే అని చూసి చూడనట్టు ఉండటం కూడా ఒక రకంగా నేరాన్ని ప్రోత్సహించడవే అవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తున్నామని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుతో, స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించి వారికి శిల్పారామం వద్ద దుకాణ సముదాయాన్ని కేటాయించామని, సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించి మహిళలు అదానీ, అంబానీలతో పోటీపడేలా చర్యలు చేపట్టామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యంతో పాటు వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశామని, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా చర్యలు తీసుకుంటూ, మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి మహిళా శక్తి స్ఫూర్తిని చాటామన్నారు. మహిళా శక్తిపై రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని, దేశంలోనే తెలంగాణను మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే స్టాండ్ విత్ హర్ కార్యక్రమం తీసుకున్నామన్నారు.




EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.